కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## త్రీడీ ఆర్టిస్ట్‌ని అభినందించిన తెలంగాణ గవర్నర్



2లో...

రామగిరి ప్రభాతవార్త: ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ని కలిసే అవకాశం దక్కింది. కృష్ణ గీసిన త్రీడీ చిత్రాల్ని చాలా ఆసక్తిగా తిలకించిన గవర్నర్.

### మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం

# అధిక ప్రాధాన్యత

**భూపాలపల్లి సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ**

భూపాలపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త: విద్య, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శనివారం రేగొండ మండలం భాగిర్తిపేటలో బుద్ధారం నుండి కొడవటంచ వరకు రూ. 50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు, రూ. 130 కోట్లతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు, రూ. 10 కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి 2 ఇంక్లైన్ వరకు రూ. 4 కోట్లతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కౌన్సిలర్లుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని 130 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల, హాస్టల్ భవనానికి శంకుస్థాపన దానికి తోడు నర్సింగ్ కళాశాల ఈ ప్రాంతానికి మంజూరు చేశామని తెలిపారు.

2 లో..





### అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- కామన్ డైట్ మెనూతో విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యం
- బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం
- రాబోయే నాలుగేళ్లలో అన్ని హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణం
- గత పాలనలో గురుకుల కార్యదర్శి వసతిగృహాలను భ్రష్టు పట్టించాడు
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ
- మెనూ ప్రారంభించిన.. కలెక్టర్ పమేల సత్పతి



2లో...

మానకొండూర్, ప్రభాతవార్త: అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.



2లో...

## ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏమిటో ..

### హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారంకై త్వరలో హాస్టల్‌లో నిద్ర

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలను అవలంభిస్తుందని, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏంటని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కేసులు పెట్టిన, జైల్లో పెట్టినా, ప్రాణం తీసినా సరే ప్రజల గొంతుకనవుతానని అన్నారు.

# మహిళా సాధికారతలకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



మొదటి పేజి తురువాయి..

రాష్ట్ర ప్రభుత్వం 8 మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్, 28 పారామెడికల్ కళాశాల ప్రారంభించినట్లు తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వమే బాధ్యత తీసుకుని వైద్య విద్యను ప్రోత్సహించడానికి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మాట నిలబెట్టుకునే విధంగా తమ ప్రభుత్వం సంపూర్ణంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మూడు అంశాలు నమ్ముతుందని ఒకటి విద్య రెండవది వైద్యం మూడోది మహిళా సాధికారితకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికార అనేది రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రహ్మాండంగా మొదలు పెడితే మధ్యలో ఆపేసారని తెలిపారు. తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 5 లక్షల సరిపోవని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్య ఇబ్బందులు ఉన్న పది లక్షల వరకు ఒక ఖర్చు పెట్టుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతం పోరాటాలకు చరిత్ర ఉన్నదని, ఆనాడు భూసంస్కరణలు తీసుకొచ్చిన చరిత్ర ఇందిరా గాంధీ దని, ప్రతి పేదవానికి వ్యవసాయ భూమి, ఇంటి స్థలము ప్రతి కుటుంబానికి ఇచ్చినటువంటి ఘనత ఇందిరా గాంధీ దక్కుతుందని పేర్కొన్నారు. ప్రతి పేదవానికి ఐదు లక్షల రూపాయలతో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.గత 10 ఏళ్ల భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆయన తెలిపారు. 200 యూనిట్లు కరెంటు ఇస్తామని మాట ఇచ్చి ఇస్తున్నామని తెలిపారు. ఎన్ హెచ్ హైవే మీద ప్రమాదాల నివారణకు ప్రజలను కాపాడుకునేందుకు అంబులెన్స్ మంజూరు చేశామని, పలిమేల, గోరికొత్తపల్లికి అంబులెన్స్ కావాలని ఎమ్మెల్యే కోరారని మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులు, గనుల నిలయమని, లక్ష్మీనరసింహస్వామి, కాలేశ్వరం ప్రాసిస్టమైనదని కార్మికులను కాపాడుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది అని తెలిపారు. సింగరేణి కార్మికులకు చాలా గొప్ప చరిత్ర ఉన్నదని త్యాగదనులు, పోరాటయోధులు ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్య, వైద్యాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా మంచిగుంటేనే ఏ పని అయినా చేయవచ్చని వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు 203 వైద్య, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృత దేహాలు భద్రపరిచేందుకు ఏసీ గదిని మంజూరు చేయాలని సూచించారని మంజూరు చేస్తామన్నారు. మహారాష్ట్ర నుంచి అనేకమంది ప్రజలు జిల్లా కేంద్ర ఆస్పత్రికి వైద్య సేవలకు వచ్చే అవకాశం ఉందని వారికి వసతి సౌకర్యాలు కల్పించాల్సిన భాద్యత ఉందని తెలిపారు . చిట్యాల మండలం పరిసర మండలాల ప్రజలు వస్తున్నారని అట్టి ఆసుపత్రిలో 15 మంది సిబ్బందికి ముగ్గురు సిబ్బంది ఉన్నారని మిగిలిన ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. రేగొండ నుంచి ఘనపురానికి భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గోరుకొత్తపల్లి మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని శాసన సభ్యులు కోరారని, మంజూరు చేస్తామని అన్నారు. గోరికొత్తపల్లి మండలం కొత్తగా ఏర్పడిందని ఆ మండలానికి 108 అంబులెన్స్ను మంజూరు చేస్తామన్నారు. నర్సింగ్ కళాశాలకు మంజూరు చేశారని నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి 26 కోట్లు మంజూరు చేశారని జిల్లా ప్రజలందరూ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నూతన కళాశాలకు అవసరమైనటువంటి సౌకర్యాలు ఫర్నిచర్ మంజూరు చేయాలని కోరారు. ఆయుష్ భవనంతో పాటు వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని 200 పోస్టులు మంజూరు చేసిందని తెలిపారు. సింగరేణి సంస్థ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను నింపాలని సిఎండి ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు, ఇసుక బూడిదల లారీలు నిరంతరం వాహనాల వల్ల ప్రమాదంలో. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని భూపాలపల్లికి రింగ్ రోడ్డు మంజూరు చేయాలని. సూచించారు. రామప్ప నుండి డిబిఎం 38 కు లింకు కలిపితే గోరు కొత్తపల్లి, రేగొండ, చిట్యాల, గణపురం నాలుగు మండలాలలో 44,700 ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు రహదారి నిర్మాణానికి 50 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. 130 కోట్లతో మెడికల్ భవనానికి, 15 కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇన్ క్లైన్ వరకు 4 కోట్లతో సైడ్ నిర్మాణం కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు . ప్రభుత్వ ఆసుపత్రి పైన నాలుగు అంతస్తుల నిర్మాణ పలుకు శంకుస్థాపన చేశారు . అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు బంధువు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. భూపాలపల్లి మారుమూల ప్రాంతమని ఆయుష్ భవనానికి గతంలో మంజూరు ఇచ్చారు. కానీ ఆసుపత్రిలో సంబంధించిన వైద్యులను సూపర్డెంట్లను భర్తీ మంజూరు చేయలేదని ఆయన తెలిపారు . వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి భవనానికి 50 పడకల ఆసుపత్రికి ఆయుర్వేద డాక్టర్లను అన్ని వసతులతో పోస్టులు మంజూరు చేయాలని కోరారు. వైద్య కళాశాలలకు రెండవ సంవత్సరం పిల్లలు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే విద్యనుంచే పిల్లలకు వసతి సౌకర్యం కి 13 కోట్లతో శంకుస్థాపన చేసామని క్రీడామైదానం బస్సులు ఖాళీ ఉన్నటువంటి పోస్టులను మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అంబులెన్స్ వ్యవస్థ చేపట్టారని మొగుళ్ళపల్లి మండలానికి అమలు సౌ కర్యం లేదని మొగిలిపల్లి మండలానికి అంబులెన్స్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం






మొదటి పేజి తురువాయి..

రాష్ట్రంలోని అన్ని వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూ అమలు లో భాగంగా మానకొండూర్ మండలం దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నూతన మెనూ కార్యక్రమ ప్రారంభోత్సవాని జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి తో కలసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ పేద, ధనిక, కుల, మత భేదం లేకుండా అందరికీ ఒకే రకమైన విద్యను అందించడం కోసం 1972లో పివి నరసింహారావు గురుకులాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇదే విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూతో అన్ని హాస్టల్లలోని విద్యార్థులందరికీ ఒకే రకమైన సమతుల ఆహారం అందుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్యేయం అన్నారు. బలవర్ధక ఆహారం తీసుకోకపోవడం వల్ల పిల్లలు లోప పోషణతో బాధపడతారని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన డైట్ మెనూ అమలు చేస్తుందన్నారు. 16 సంవత్సరాల తర్వాత కాస్మోటింగ్ చార్జీలను 200 శాతం, డైట్ చార్జీలు 40 శాతం మేర పెంచిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన డైట్ విధానాన్ని పాటించని హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. రాబోయే రోజుల్లో అన్ని సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఇప్పటికే తిమ్మాపూర్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం మరమ్మతులు అవసరమైన హాస్టల్ భవనాలను జిల్లా యంత్రాంగం గుర్తించి మరమ్మతులు చేయించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదివే విద్యార్థులు ఆటలు, క్రీడా పోటీల్లో ముందున్నారని తెలిపారు. జిల్లాలో ఎస్పీగా పనిచేసిన సమయంలో ఎంతోమందిని బూటక ఎన్కౌంటర్లు చేశారని, అలాంటి అవినీతిపరున్ని బిఆర్ఎస్ పాలనలో గురుకుల కార్యదర్శిగా నియమించడంతో గురుకులాల వ్యవస్థను 8 ఏళ్లుగా భ్రష్టు పట్టించారని ఆరోపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి మాట్లాడుతూ.. విద్యార్థులంతా సమానమేనని, అందరికీ ఒకే రకమైన మెనూ ప్రభుత్వం అమలు చేయడం హర్ష నీయమని తెలిపారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలు తో కూడిన నూతన డైట్ మెనూ విద్యార్థుల ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. మెనూ అమలుపై ప్రభుత్వం వెలువరించిన హాండ్ బుక్ లోని సూచనలు పాటించాలని వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. పేద ప్రజలు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి, జిల్లా కలెక్టర్ కు పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన డైట్ మెనూ అమలుకు సంబంధించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యార్థులు చేపట్టిన నృత్య, యోగ, బుర్రకథ ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి, జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి, ఎంఈఓ మధుసూదనాచారి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆర్.బాబు, ప్రిన్సిపాల్ జగన్నాథం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాసరెడ్డి, వాల అంజిత్ రావు, రామిడి తిరుపతి,గుడాల మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, దూలం వీరస్వామి, మండల యూత్ అధ్యక్షులు కొండ్ర సురేష్, మందల బక్కారెడ్డి, రేవెల్లి రాజలింగం, మాడిశెట్టి రాజయ్య, తాళ్లపల్లి నరేష్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, వరాల చారి, జీడి శ్యాంసుందర్, కనకం కుమార్, రాపాక సుభాష్, నల్లంగి కొమురయ్య యాదవ్, కసిరెడ్డి లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, రామగిరి సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

## త్రీడీ ఆర్టిస్ట్ని అభినందించిన తెలంగాణ గవర్నర్

మొదటి పేజి తురువాయి..

దాదాపు 40 నిమిషాల పాటు త్రీడీ ఆర్ట్ గురించి అడిగి ప్రత్యేకంగా అభినందించారు. మాయసభ లోని మాయ కొలను ని త్రీడి లో చిత్రించి గవర్నర్ ముందు కృష్ణ ప్రదర్శించారు. మహాభారత కాలంనాటి ఆర్ట్ ని అభివృద్ధి చేయాలని, రాజ్ భవన్ లో కూడా ఒక త్రీడి ఆర్ట్ చేయాలని, రాజ్ భవన్ స్కూల్ లో త్రీడీ ఆర్ట్ అవగాహన వర్క్ షాప్ నిర్వహించాలని గవర్నర్ కృష్ణకి సూచించారు.కృష్ణ రాసిన త్రీడీ డ్రాయింగ్ బుక్ ని కూడా చదివి, కృష్ణ కృషిని మెచ్చుకున్నారు. వెంకట నవీన్ ఉషోదయ సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏమిటో..

మొదటి పేజి తురువాయి..

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా....? ఓటు వేసిన పాపానికి లగచర్ల రైతులను జైల్లో పెడతారా అని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ ని అరెస్టు చేయాలని చూస్తే రాష్ట్రం అగ్ని గుండం అవుతుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టిన, జైల్లో పెట్టిన చివరకు తన ప్రాణం తీసిన తెలంగాణ ప్రజల తరపున గొంతుకనవుతానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుంటే ప్రశ్నించిన వారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెట్టిస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రశ్నించే హక్కు లేనట్టుగానే వారి వ్యవహారం ఉందని అన్నారు. లగచర్ల రైతులు ప్రభుత్వానికి తమ భూమిని ఇవ్వమంటూ వేడుకున్నప్పటికి వినకుండా దౌర్జన్యంగా ప్రభుత్వం పేదల భూములు లాక్కుంటూ ఎదురు తిరిగిన వారిని అరెస్టులు చేయించి జైల్లో వేయించడం సిగ్గుచేటు అన్నారు. లఘుచర్ల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఓటు వేసినందుకు అన్ని విధాలా అండగా ఉండాల్సింది మర్చిపోయి వారిని జైల్లో పెట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే వారందరిని అరెస్టు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో అభివృద్ధి చెందేలా చేసిన కేటీఆర్ ను చూసి రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో నేర్చుకోవాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు రెండో విడత రాలేదంటూ తమ నిరసన తెలిపేందుకు వచ్చిన దళిత మహిళలపై కేసులు పెట్టించి, వారితో అసభ్యంగా ప్రవర్తించే విధానం హేయనియమన్నారు. వారం రోజుల్లో దళిత బంధుపై ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని, కమిషనర్ ను కూడా హుజురాబాద్ కు రావాల్సిందిగా ఆహ్వానిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ప్రభుత్వంపై మాట్లాడితే తనపై 30 కేసుల వరకు నమోదు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటే ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని ఖచ్చితంగా నిలదీస్తామని అన్నారు. ప్రభుత్వం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళితే తిరిగి తనపై కేసులు పెట్టడం దారుణం అన్నారు. హుజురాబాద్ లో కూడా హైడ్రా అంటూ అధికారులు సర్వే చేస్తున్నారని, హైడ్రా పేరుతో పేదవారి ఇంటిని కూల్చే ప్రయత్నం చేస్తే ఏ ఒక్క అధికారి కూడా బయటకి వెళ్ళరని హెచ్చరించారు. తన గొంతులో ప్రాణం ఉండగా హుజురాబాద్ లోని ఒక్క ఇంటిలోని ఇటుకను కూడా తీయనీయనని హామీ ఇచ్చారు. హైడ్రా పేరుతో ఎవరికైనా నోటీసులు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు. గురుకుల విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం అసెంబ్లీ సమావేశాల తర్వాత హాస్టల్ నిద్ర చేస్తానని ఆయన అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, ఇమ్రాన్, కొండ్ర నరేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి సారించిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణం లోని పలు కుల సంఘాల కమ్యూనిటీ భవన అభివృద్ధి పనులకు, డ్రైనేజీ, సిసి రోడ్ల అభివృద్ధి పనులకు టీడీని నిధుల నుండి నిధులు మంజూరు కాగా శనివారం జువ్వాడి ప్రొసీడింగ్ లు అందచేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. కోరుట్ల నియోజకవర్గంలో నాలుగు కోట్ల 64 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు అయ్యాయని, మెట్పల్లి పట్టణంలో రూ. 46. లక్షలు మంజూరు అయినాయని, వాటిని సంఘ కమిటీ భవనాలకు ప్రొసిడింగ్ లెటర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం నిర్మాణ, అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది . కొన్ని చోట్ల డ్రైనేజీలకు, సీసీ రోడ్లకు, నిధులు మంజూరు కాగా వాటిని కూడా ప్రారంభించారు. ఇది ప్రజా పాలన ప్రభుత్వము ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాలతో ముందుకు సాగుతుందని, ప్రతిపక్షాలు ఓర్వలేక అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని ప్రజలు గ్రహిస్తున్నారని, అలాగే ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వడం జరుగుతుందని దీనిని పేద ప్రజలను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోమిరెడ్డి విజయ్ ఆజాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కౌన్సిలర్ యామ రాజయ్య ,ఎర్రోళ్ల హన్మాండ్లు, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,ఆకుల లింగారెడ్డి ,ఎండి షాకీర్, జెట్టి లక్ష్మణ్ ,దానవేని గంగరాజు, నారాయణ యాదవ్, మల్లయ్య యాదవ్ , తుమ్మనపల్లి రాంప్రసాద్, గాజా రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి మెరుగైన సౌకర్యాలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి నూతన డైట్ మెనూ ప్రారంభించిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.మెట్ పల్లి పట్టణంలోని మైనార్టీ బాలుర పాఠశాల , కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని,మంచి స్థాయిలో ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ప్రభుత్వం మెనూ చార్జీలు 40 శాతం మేర కాస్మోటిక్ చార్జీలు 200 శాతం మేర పెంచి, విద్యపై తమకున్న విధానాన్ని తెలుపకనే తెలిపిందని అన్నారు. ఈ విధమైన ప్రభుత్వ హాస్టల్ లు తెలంగాణలో తప్ప దేశంలో మరి ఏక్కడ లేవని తెలియజేశారు. ప్రభుత్వ విద్యా విధానాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని, అంతేకాక ఆయన విద్యార్థులతో మమేకమై వారి బాగో గులు తెలుసుకున్నారు. అనంతరం పాఠశా లలోని క్లాస్ రూములు, స్టోర్ రూమ్, మూత్ర శాలలు ,కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ ని తనిఖీ చేసి సంతోషాన్ని వ్యక్త పేశారు. అనం తరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలను చూసి, విద్యార్థుల ను అభినం దించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లను కొనియాడారు, అనంతరం డైట్ కమిటీ, హెల్త్ కమిటీలతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. డీఎస్పీ ఏ. రాములు, మున్సిపల్ కమిషనర్ మోహన్. సిఐ ఏ. నిరంజన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కే. తిరు పతి, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కానంపెల్లి గ్రామ రజక కమ్యూనిటీ నిరుపేద కుటుంబానికి చెందిన మహ రాజు సౌమ్య భర్త నరేందర్ ప్రమాదవశాత్తు శుక్రవారం రోజున ఇల్లు మంటల్లో పూర్తిగా కాలిపోయింది రెక్కాడితే కాని దొక్కాడని ఆ కుటుంబానికి తినడానికి కూడా తిండి లేక ఇబ్బంది పడుతున్న సమయం లో గ్రామ నాయకులు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా వారికి విషయం వివరించగా వెంటనే స్పందించి నేటి రోజున తాత్కాలికంగా 5000 ఐదువేల రూపాయలను పంపించగా అట్టి రూపాయలను కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు రజక సంఘం మండల అధ్యక్షులు గుడి కందుల ఎల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కంసాని ఎల్లయ్య, సంపత్, రాపల్లి సుజాత, ప్రతిభ బేగం, సురేష్, అజేయ్,పాల్గొన్నారు అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎంతో దయ హృదయంతో ఎక్కడో విదేశాల్లో ఉంటూ మా కుటుంబానికి స్పందించి ఆర్థిక సహాయం పంపినందుకు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కి కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప దేవాలయానికి భూమి పూజ

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే అయ్యప్ప దేవాలయం కు శనివారం భూమి పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అయ్యప్ప స్వాముల భజనల మధ్య ప్రత్యేక హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ నిర్వహించారు. ఈనెల 16న అయ్యప్ప ఆలయం నిర్మించే స్థలంలో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని అయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజను విజయవంతం చేయాలని కోరారు. అయ్యప్ప దేవాలయనిర్మాణానికి దాతలు ముందుకు రావాలని అయ్యప్ప సేవా సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఈశ్వర్ శర్మ అయ్యప్ప సేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

గొల్లపెల్లి, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలబడుతోందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 27 లక్షల రూపాయల విలువ గల 108 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కు అండగా నిలబడి ఉంటుందని, ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ సైనికుల్లా పని చేయటం తమ కర్తవ్యమని అన్నారు.అనంతరం మండలంలోని రాపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, మండల పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్,కొండ వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్,బుర్ర భూమన్న,యువత అధ్యక్షులు పురంశెట్టి గౌతం,నాయకులు గురజాల బుచ్చిరెడ్డి,తడగొండ విజయ్, కాశ గంగాధర్, రాజేశ్వరరావు, కాసారపు ప్రవీణ్,గంగారం, నేరెళ్ల మహేష్,విజయ్, జేరిపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిలల పైన నవీన శిలాయుగపు చారిత్రక ఆధారాలు

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో సామాన్య పూర్వ సంవత్సరం 12 వేల సంవత్సరం నుండి సామాన్య పూర్వపు 2000 సంవత్సరాల మధ్య కాలపు నవీన శిలా యుగపు చారిత్రక ఆధారాలను డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి కనగర్తి వెంకటేశ్వర ఆలయం సమీపంలో గుర్తించారు, మండలంలోని కనగర్తి గ్రామంలో దానకుంట చెరువు పక్కన గుట్టలపై ఆది మానవులు తమ జీవన విధానంలో ఉపయోగించిన పనిముట్ల గ్రూవ్స్ని గుర్తించారు. రాతి పనిముట్లతో వ్యవసాయం సాగు చేసుకునేవారని దాని మూలంగా గుట్టలపై ఏర్పడ్డ తొమ్మిది గ్రూప్స్ ను గుర్తించారు, చారిత్రక ఆధారాలు గ్రామస్తులు పరిరక్షించుకోవాలని పరిశోధకుడు రత్నాకర్ రెడ్డి అన్నారు

# నేరాలు-దారుణాలు

## బంజేరుపల్లె వద్ద రోడ్డు ప్రమాదం

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బంజర్ పల్లె గ్రామం వద్ద పేర్కపల్లె గ్రామస్తులు రోడ్డు ప్రమాదంలో గాయపడగా అటుగా వెళ్తున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, వెంటనే స్పందించి దగ్గర ఉండి ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణమే తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి పంపించి, ఆసుపత్రిలో చికిత్స చేయించారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలానికి చెందిన చెందిన సీనియర్ పాత్రికేయులు కట్ట శ్రీనివాస్ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోస్కుల జలంధర్, ఫ్యాక్స్ చైర్మన్లు డాక్టర్ సుంకిశాని రాజుసుమన్ రావు, గందె మాధవ రావు, నాయకులు బొల్లం రమేష్, ఒరుగంటి అశోక్ రావు, బలభక్తుల కిషన్, కనుకుట్ల లింగారెడ్డి,మ్యాకల లింగారెడ్డి, కందుకూరు సత్తయ్య, కలకోట సత్యం, వెంకటేష్,జలంధర్, రాకేష్, వీరస్వామి, రత్నం, రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కుటుంబాలకు వివిధ రకాల పోటీలు

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 19 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 20 న ఉదయం 9 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక కమ్యూనిటీహాలు నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు.

## మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఓసిపి 3 కృషి భవన్‌లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మల్టీడిపార్ట్‌మెంటల్ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి, ఉద్యోగుల నుంచి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలను పూర్తి పని గంటలు వినియోగించి రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, గనిలో ఉత్పత్తి సజావుగా సాగాలంటే వాహనాల మరమ్మత్తులు సకాలంలో పూర్తి చేసి అందించాలని అన్నారు. అనంతరం వారు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, అధికారులు ఎస్.మధుసూదన్, ఎం.రాముడు, ఎస్.అనిల్ కుమార్, మురళీకృష్ణ, తిరుపతి రెడ్డి, భారత్ కుమార్, రాజాజీ, రాజు, షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

# విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

**-మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలి**
**-జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. లత**

మేడిపల్లి, ప్రభాతవార్త :



పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు కలవకుండా చూసుకోవాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. లత ఆదేశించారు. మేడిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.లత పరిశీలించారు. తెలంగాణ న్యూ కామన్ డైట్ మెనూ ప్రోగ్రాం లాంచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేడిపల్లి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలను సందర్శించి, పాఠశాలలో ఉన్న వసతుల గురించి మరియు కాస్మోటిక్ చార్జెస్ రెండు వందల శాతం పెంచడం గురించి మరియు పిల్లల డైట్ మెనూ తెలంగాణలోని అన్ని గురుకుల పాఠశాలలో ఒకే విధంగా ఉండాలని, శుభ్రత పరిశుభ్రత పాటించాలన్నారు. పాఠశాల విద్యార్థుల చదువు, ఆటల గురించి విద్యార్థులకు అందించే నాణ్యమైన ఆహారం గురించి, మెనూ ప్రకారం ప్రతిరోజు అందించే కోడి గుడ్లు,పాలు పండ్లు, వారానికి రెండుసార్లు చికెన్ నెలకు రెండు సార్లు మటన్, ఫుడ్ పాయిజన్ కాకుండా కల్తీ లేని శుభ్రం పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని పోషక విలువలు కలిగిన్న,ఆహారం తీసుకుంటేనే విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అనేక రంగాలలో ఉద్యోగం సాధించారు అని ప్రభుత్వం ఇస్తున్నటువంటి వసతులను అన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు అంబేద్కర్ లాగా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో నిలిచి భావి భారత పౌలుగా ఎదిగి మన రాష్ట్రానికి పుట్టిన నేలకు తల్లితండ్రులకు గురువులకు దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. బాల్య దశలోనే మంచి మంచి అలవాట్లను క్రమశిక్షణను అలవర్చు కొని అబద్దాలు ఆడకుండా నిజాయితీగా ఉండాలని క్రమశిక్షణ తో ఉపాధ్యాయులు చెప్పింది వినాలని తెలియని విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు 100 కిలోల చికెన్ తో, కూరగాయలతో మిల్ మేకర్ కూరతో సాంబారు, సహపంతి భోజనం చేసారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మండల ఎమ్మార్వో వసంత, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పేరెంట్స్ కమిటీ మెంబర్లు తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, క్రీడా అధ్యాపకులు నిరంజన్ గారు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి బూత్ కమిటీల ఏర్పాటు

కథలాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని దులూర్ గ్రామంలో బిజెపి బూత్ కమిటీ లను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్ మాట్లాడుతూ బూత్ కమిటీ ఏర్పాటు చేసి పార్టీ భలే పెదాన్ని కృషి చేయాలని కోరారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో పార్టీ నీ బలోపేతం చేసి, రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపొందాలని కోరడం జరిగింది. బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చందనగిరి రాజేష్, క్యాతం జలెందర్ రెడ్డి, వేములవాడ వెంకటేష్, పుంద్ర మిన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నరేందర్ రవి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మాల్యాల మారుతి,రాజారెడ్డి జనార్దన్ రెడ్డి జగన్ గంగాధర్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

భీమారం, ప్రభాతవార్త



వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, ప్రోత్సాహంతో, మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి కృషితో భీమారం మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులు అందచేయడం జరిగింది. గ్రామానికి చెందిన కోటే లక్ష్మి రూ. 52వేలు, కోటే బుచ్చిరెడ్డి రూ. 60వేలు, లోకిని రాకేష్ రూ. 20వేలు, ధనిశెట్టి ఎల్లయ్య రూ. 25వేలు, గోలి నగేష్ రూ. 11వేల విలువ గల చెక్కులను గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వం లో ఆరోగ్యం మరియు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న వారికి ఒక వరంలా ఉన్నదని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్ గౌరవ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వడ్డె రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జిల్లా రమేష్, మాజీ సర్పంచ్ గోరే దశరథం, సందేల తిరుపతి , కొప్పెలా కృష్ణారెడ్డి, దర్శనాల లక్ష్మి నర్సయ్య, బీజేపీ నాయకుడు బద్దం రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన పేరెంట్స్ కార్యవర్గం కమిటీ ఏర్పాటు

కోరుట్ల, ప్రభాతవార్త:

పట్టణం లోని కల్లూరు రోడ్డు లో గల గురుకుల సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నూతన పేరెంట్స్ కార్యవర్గం కమిటీ ఎన్నుకున్నారు . ఈ కమిటీలో అధ్యక్షులుగా బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షు లుగా బైరీ స్వప్నకార్, జనరల్ సెక్రటరీగా మారంపెల్లి రవికుమార్, సెక్రటరీగా వాని, శంకర్, రవి, సల హదారులుగా కోన అశోక్, కీర్తి, సంజీవ్, రాజేష్ లు ఎన్నికైనారు. గురుకుల ప్రిన్సిపల్ బండి బాబు కు వారు తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా యైటింక్లయిన్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో మహిళలకు, పిల్లలకు ఆట పోటీలను శని వారం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు రన్నింగ్, బాల్ త్రో, బాంబ్ ఇన్ సిటీ, మ్యూజికల్ చైర్మన్ తదితర ఆటల పోటీలు ఇర్వహించారు. పోటీలలో యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ నుంచి మహిళలు ఉత్సా హంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి 23వ తేదీన సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడి యంలో జరిగే ప్రధాన వేడుకలలో జీఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బ హుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, కమ్యూనికేషన్ సెల్ అండ్ సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని సంఘ గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం కనుల పండుగ నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకా గౌడ్, శంకర్ గౌడ్, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో డైట్ మెనూ ప్రారంభం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహం, ఎస్సీ బాలికల మినీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ మెనూ కార్యక్రమం అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని, కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడలేని విధంగా కాస్మోటిక్ ఛార్జీలు, డైట్ చార్జీలు విద్యార్థులకు సరిపడా పెంచినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మెనూ అమలు విధానంలో అధికారులు నిర్లక్ష్యం పాటించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పి శ్రీనివాస్, ఆర్ ఐ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు వనమాల ప్రియాంక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలా జలపతి రెడ్డి, డైరెక్టర్ నుతి పెల్లి రాజం, మాజీ అధ్యక్షులు నల్ల రాజన్న, నాయకులు వన తడువుల నరసయ్య, ఎర్ర భూమయ్య, లక్ష్మారెడ్డి, బందారి రమేష్, బోదాసు నరసయ్య, కోటగిరి ఆనంద్, మరిపెల్లి మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి నాగరాజు, ఉపాధ్యాయురాలు సుమలత, శ్రీలత, సులోచన, జ్యోతి, అరుణ, వనిత, వనిత పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్**

మేడిపల్లి, ప్రభాతవార్త :



జల్పల్లి ఫామ్ హౌస్ లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు.. గత కొంతకాలంగా మంచు కుటుంబంలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త వెళ్లిన వారిపై దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించిన,దాడులకు పాల్పడిన వారి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్గం మహేష్, నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు,బక్కురి నరేష్,వెల్మలపల్లి చిరంజీవి,కుందారపు ప్రభాకర్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

మారం, ప్రభాతవార్త:

మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన చెందిన కోరుట్ల పాత్రికేయులు పెదిమల్ల రాజు, ప్రభాకర్ ల మాతృమూర్తి గంగుబాయి అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల కు చెందిన పాత్రికేయులతో కలిసి శనివారం వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. సురేందర్ పాత్రికేయులు సామల్ల శ్రీనివాస్, ఉరుమడ్ల శ్రీనివాస్, హైమద్, కత్తిరాజు శంకర్ నాయకులు శనిగారపు రాజేష్,మనోజ్, శంభోజి మదు, మహారాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మిపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాఠశాల లోని వంటగదినీ పరిశీలించి హాస్టల్ రోజువారీ డైట్ గైడ్ ను ఆవిష్కరించారు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేయడం జరిగింది విద్యార్థుల పేరెంట్స్ తో కలిసి భోజనం చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గురుకులాలు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నైపుణ్యత నాణ్యమైన వసతి సదుపాయాలు విద్యార్థులకు కల్పించాలని ఏర్పాటు చేయటం జరిగింది కానీ ఏటా తరగతులు పెరగడం విద్యార్థుల సంఖ్య పెరగడం వసతి సౌకర్యాలు సొంత భవనాలు లేక పోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు భోజనం కల్పించాలని ఉద్దేశం తో 100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ ను చలిగల్ లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అనే ఉద్దేశంతో 40 శాతం డైట్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు 75 రూ నుండి 275 పెంచడం జరిగిందన్నారు విద్యార్థులకు విద్య తోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ముఖ్యం అని కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పెషల్ ఆఫీసర్ డా.నరేష్ ప్రిన్సిపాల్ చైతన్యమాజీ సర్పంచ్ లు చెరుకుజాన్ గంగన్న నాయకులు నక్క ఇంద్రయ్య నక్కల రవీందర్ రెడ్డి ఏలేటి రాజీ రెడ్డి సత్తి రెడ్డి పురిపాటి రాజీ రెడ్డి చంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ బోనగిరినారాయణ సుధాకర్ బాపు రెడ్డి ప్రభాత్ సింగ్ ఠాగూర్ వంశి యం ఏ ఆరిఫ్ రాజేష్ నాయకులు విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి


## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుపట్టణంలో 31 వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శనివారం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్..ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో టి యు ఎఫ్ ఐ డి సి 5 కోట్లు బాకాయి నిదులు మంజూరు చేశాం.50 లక్షల మజిద్ బకాయి బిల్లులు మంజూరు చేశాం.ప్రజల భాగస్వామ్యం తోనే పట్టణం అభివృద్ధి..లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి.50 లక్షల పనులు చేయాల్సి ఉన్నాయి.టెండర్ వేసి కాంట్రాక్టు చేయని కాంట్రాక్టర్ లకు నోటీస్ ఇవ్వాలని పనులు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు...ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి ,స్థానిక కౌన్సిలర్ అజార్, ఎ ఇ శరన్, ముజీబ్, దుమాల రాజ్ కుమార్, అరిఫ్,అహమ్మద్,, షకీర్,



ఫిరోజ్, కుతుబ్, ఖలీం, యసర్, సుభాన్, కౌన్సిలర్ లు రాము,పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్,నాయకులు డిష్ జగన్,కూతురు శేఖర్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావుని కలిసిన రాయికల్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ వారు టీపీసీసీ డెలిగేట్ కాంగ్రెస్ నాయకులు సుజిత్ రావుని మెట్పల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారి పేర్కొన్నారు.. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా అబ్దుల్ మసూద్, జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్, మండల్ జనరల్ సెక్రటరీ మహేష్, సుధాకర్, ప్రవళిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ షాకీర్,బొడ్డు గంగాధర్,అసెంబ్లీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా భాపుర రాజీవ్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బోధను జలపతి, జాఫర్ ఇమాన్ ఆశం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అర్ ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 23వ వార్డుకు చెందిన చింత గంగాధర్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60000 వేల రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మణ్ ,కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

**- నాసిరకం పదార్థాలతో కేకుల తయారు చేస్తున్న బేకరీలు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా గల బాబా సాయి బెంగళూర్ బేకరి లో కుళ్ళిపోయిన గుడ్లు తో,కాలం చెల్లిన ముడి పదార్థాలతో పిజ్జా, బర్గర్స్, కేకులు తయారు చేస్తున్నారు అని మునిసిపల్ అధికారుల దృష్టికి వస్తే మునిసిపల్ అధికారిలు వచ్చి తనిఖీల చేయగా కాలం చెల్లిన పదార్థాల తో చేస్తున్న వస్తువులు దర్శనం ఇచ్చాయి వెంటనే అధికారులు స్పందించి ఆ బేకరిని మూసివేశారు

# న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిమ్మాపూర్ లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో శనివారం రోజున న్యూ కామన్ డేట్ మెనూ ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలు పిల్లలకు నిరుపేద వర్గాలకు మంచి విద్యాబోధన నేర్పించాలన్న బావనతో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజ్ సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో మన జగిత్యాల జిల్లా కేంద్రంలో రెసిడెన్షియల్ ఉమెన్ కాలేజ్ మంజూరు చేయడం జరిగింది కొంత తాత్కాలిక సమస్యలు ఉన్నాయి వాస్తవమే సమస్యలు పరిష్కరించలంటే పూర్తి స్థాయిలో శాశ్వత భవన నిర్మాణం జరిగినప్పుడే సమస్యలకు పరిష్కారం అవుతుంది తెలిపారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలకు కావాల్సిన వసతి సౌకర్యం జాప్యత భవన నిర్మాణం చేపట్టలేక పోవడంతోని అర కొర వసతులతో పిల్లలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు అని సమస్యలను దృష్టిలో పెట్టుకుని నూతన ప్రభుత్వం ఎన్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టడం ఁ ఈ కార్యక్రమంలో ఆర్ డిఓ మధుసూదన్ తాసిల్దార్ కళాశాల ప్రిన్సిపల్ గనుక శ్రీలత టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు

# మాతా శిశు కేంద్రంలో శిశువు మృతి

ఆలస్యంగా వెలుగులోకి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం లోని మాత శిశు కేంద్రంలో మూడు రోజుల శిశువు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామానికి చెందిన గంగాధర్ శ్రీలత దంపతులకు ఈనెల పదవ తేది మంగళవారం రాత్రి పది గంటలకు మగ పిల్లాడికి జన్మనిచ్చారు గురువారం రోజున తల్లి పాలు తాగిన తర్వాత సుమారుగా సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పిల్లాడిలో కదలికలు లేకపోవడంతో అక్కడి సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటా హుటిన ఐ సి యూ లకు తీసుకెళ్లి అరగంట తర్వాత పిల్లాడు చనిపోయాడు అని చెప్పడంతో తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి కొద్ది సమయం క్రితం బాగానే ఉన్న పిల్లాడు అకస్మాత్తుగా మృతి చెందడంపై డ్యూటీ డాక్టర్లని సిబ్బందిని నిలదీయడంతో తల్లి పాలు తాగేటప్పుడు బాబు ఊపిరితిత్తుల్లోకి పాలు వెళ్లడం ద్వారా పిల్లాడు చనిపోయాడని చెప్పడంతో ఈ విషయం నమ్మదగిన విధంగా లేదని పిల్లాడి తల్లిదండ్రులు తెలిపారు ఆస్పత్రి సెక్రటరీ సిబ్బంది చనిపోయిన పిల్లాడిని తొందరగా ఇక్కడి నుండి తీసుకెళ్లాలని వారిపై ఒత్తిడి చేయడం పలు అనుమానాలకు దారితీస్తుంది పిల్లాడు చనిపోయిన ముందు రోజునే మాత శిశు కేంద్రంలో గడువు ముగిసిన మందులు అందజేస్తున్నారని విషయం వెలుగులోకి రావడం ప్రధాన ఆస్పత్రిలో డ్యూటీ సమయంలో నర్సులు పేషెంట్ లను వదిలేసి నృత్యాలు చేయడం వంటివి మరువక ముందే గురువారంసాయంత్రం మూడు రోజుల శిశువు అను మానాస్పదంగా మృతి చెందడం పై ప్రభుత్వ ఆస్పత్రుల మాతా శిశు కేంద్రాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది పేదరికంతో ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించే నిరుపేద కుటుంబాలు ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం సన్నగిల్లకముందే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు

# అనారోగ్య బాధితునికి ఎల్ఓసి అందజేత

**ముత్తారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అల్లాడి సంపత్ రావు కిడ్నీ సమస్యతో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్సకు మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.2.50లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి వ్యక్తిగత సహాయకుడు బాధితుని కుటుంబ సభ్యులకు శనివారం చెక్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా అల్లాడి సంపత్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన జగిత్యాల టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం ధర్మపురి లోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎంఎల్ఎ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా వాటి పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, అందరం సమన్వయం తో పని చేసి ప్రభుత్వ పథకాలు విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవిందర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షులు భువనేశ్వర్, సంయుక్త కార్యదర్శులు సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, వినోద్, తిరుపతి, ప్రశాంత్, గణేష్, ఆంజనేయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ బకాయిల చెల్లింపుకు హైకోర్టు ఆదేశాలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 14:**

పదవీవిరమణ బకాయిలను 24 శాతం వడ్డీతో చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి కార్యాలయంలో సీనియర్ సూపరింటెండెంట్ గా అన్నపూర్ణ పదవీవిరమణ పొందగా,10 నెలలుగా ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వక పోవడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై విచారణ జరిపిన జస్టిస్ పుల్లా కార్తీక్ ధర్మాసనం. పదవీవిరమణ బకాయిలను 24 శాతం వార్షిక వడ్డీతో కలిపి ఆరు వారాల్లో చెల్లించాలని ట్రెజరీ కార్యాలయాను ఆదేశించారని పెన్షనర్ల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

# చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

**-ఎలేటి ముత్తయ్య రెడ్డి**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు. జగిత్యాల్ జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం 10 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల ఎంపిక కొరకు జిల్లాస్థాయి పోటీలను ముత్తయ్య రెడ్డి జెండా ఊపి ప్రారంభించినారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఈ క్రాస్ కంట్రీ పోటీలను నిర్వహించడం వలన జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనతో పాటు క్రీడల్లో విద్యార్థులను పంపించాలనే సంకల్పం ఏర్పడుతుందని, దీనివలన విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి సారిస్తారని, తల్లిదండ్రులు ప్రోత్సాహంతో క్రీడల్లో ముందుంటారని గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టి మళ్లించడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు వెల్మల రాజారెడ్డి స్మారకార్థం బహుమతి, ప్రశంస పత్రాలు అందించారు. మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని క్రీడలు పట్ల అవగాహన కల్పించి విద్యార్థులను క్రీడారంగంలోకి మళ్ళించాలని కోరారు. గ్రామంలో వెల్మలరాజారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఘనంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మొదటిసారి మా గ్రామంలో నిర్వహించడంతో గ్రామంలోని యువకులు పిల్లలకు అవగాహన తోపాటు ఆలోచన కలిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, క్రీడా ఉపాధ్యాయులు అశోక్, జ్ఞానేశ్వర్, కొమురయ్య, ఉపాధ్యక్షులు రాందాస్, కార్తీక్, డాకూరి రవి, రాజ్ కుమార్. బోడ రాజన్న, రాజేశుని శ్రీనివాస్, ధర్మారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మేలైన పౌష్టికాహారం

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యల్లో భాగంగా విద్యార్థులకు మేలైన పౌష్టికాహారం అందించడానికి 40 డైట్ చార్జీలు, 200 కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు.మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో శనివారం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని అన్నారు.అనంతరం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా, బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నేటి నుండి నూతన డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగిందని, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పిల్లలతో పాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేసారని తెలిపారు. కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు.రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు .వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని , విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజు కుమార్, మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గము

**సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



రాజీమార్గమే రాజ మార్గము అని, కక్షిదారులకు సుప్రీంకోర్టు లోక్ అదా లత్ ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవచ్చని మెట్పల్లి సీనియర్ సివి ల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు పేర్కొ న్నారు. పట్టణంలోని కోర్టు లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..కోర్టులలో పెండింగ్ కేసులను కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిం చుకోవచ్చునన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్నటువంటి పలు సివిల్, క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు , చెక్ బౌన్స్ , బ్యాంకు కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. మెట్పల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్,డీఎస్పీ రాములు, కమిటీ సభ్యులు వెంకటస్వామి, శంకర్ రెడ్డి, ఏజిపి హఫీజ్, ఉపాధ్యక్షుడు రాంబాబు, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శేఖర్, భానుమూర్తి, జగన్, మానస, రమేష్, సునీల్, ప్రతాప్, భూషణ్, రాజేశ్వర్, వెంకటేష్ ,సిఐ నిరంజన్ రెడ్డి ,ఎస్ ఐ లు కిరణ్ కుమార్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో ప్రతిభ కనబరిచిన రామ్ చరణ్

రామగిరి ప్రభాతవార్త:




మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఇల్లందుల రామ్ చరణ్ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న రామ్ చరణ్ ప్లాస్టిక్ నుండి పెట్రోల్ డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించి ఎన్ టి పి సి లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రదర్శించాడు.జిల్లా కలెక్టర్ డీఈవో అధికారులు పలువురు ఉపాధ్యాయులు రామ్ చరణ్ ప్రతిభను ప్రశంసించారు.ఈ సందర్భంగా రామ్ చరణ్ తల్లిదండ్రులైన ఇల్లందుల సంజీవ్ శోభారాణి లను గ్రామస్తులు అభినందించారు.

# మెట్‌పల్లి వార్త



## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం కోరుట్లలో రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావును కలిసి డబ్బా కాంగ్రెస్ నాయకులు కోరారు. గతంలో మల్లన్న గుడికి 4 లక్షలు సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించినందుకు కృత జ్ఞతలు తెలిపారు. వచ్చే ఈజీఎస్ నిధులలో మల్లన్న గుడి చుట్టూ సీసీతో పాటు ప్రహరీ నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరారు. వచ్చే ఈజీఎస్ నిధులలో సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల వరకు కేటాయించడానికి ప్రయత్నం చేస్తా నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డబ్బా మాజీ ఉప సర్పంచ్ భూసరాజేశ్వర్, నాయకులు దేశెట్టి జీవన్, జాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర ఉత్సవాల్లో కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని అయినవోలు మల్లికార్జున స్వామి జాతరలో ఉత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు. ఉత్సవంలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మల్లన్న స్వామిని దర్శించుకున్నారు కృష్ణారావు యాదవ సంఘ సభ్యులు అయనను శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, టీజేఎస్ నాయకుడు కంతి మోహన్ రెడ్డి, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, రెబ్బటి మల్లయ్య, గనవేణి అశోక్, ముద్దం మల్లయ్య, పంతంగి వెంకటేష్, ముక్కెర వేణుగోపాల్, శ్రీనివాస్, రమేష్, సంగ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త మెనూ ప్రారంభించిన తహసిల్దార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ జగిత్యాల ఆదేశాల మేరకు ప్రభుత్వ బీసీ హాస్టల్ కామన్ న్యు డైట్ మెను తహసిల్దార్ ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పిల్లలు వారి తల్లి తండ్రుల సమక్షంలో అవగాహన కల్పించారు. హాస్టల్ పరిసరాలు, కిచెన్, స్టోర్ రూం, బాత్రూమ్ లు పరిశీలించారు. పిల్లల తో తల్లి తండ్రుల తో కలసి భోజనంచేశారు. నేటి నుంచి కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు వండి పెట్టడం జరుగుతుందాని తెలిపారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వార్డెన్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగా, మెడిటేషన్ అలవర్చుకోవాలివిద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీతరగతి గదులు కలియతిరిగి, విద్యార్థులతో ముచ్చటించి సమస్యలపై ఆరాఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచిందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తు దన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులు ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలి, విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి



దూరంగా ఉండాలని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ గారు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృదం, ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం,వైద్యం అందించాలి

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ గిరిజన పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ చెర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ, భోజనం ఎలా ఉంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. విద్యార్థులకు వైద్యం కూడా సరిగా అందించాలన్నారు. విద్యార్థులు బాగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వైస్ చెర్మెన్ నెరేళ్ల నర్సింగమ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాలగం ప్రవీణ్ (టోనీ), జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు), గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, కొంపెల్లి శ్యామ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

**- టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుమాల రామనాథ్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:**



ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రమానాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి టి పి టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రమానాద్ రెడ్డి మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పే స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్రశిక్ష ఉద్యోగులు లేకపోతే విద్యాశాఖ లోని అన్ని కార్యక్రమాలు కుంటుపడతాయని, విద్యార్థులకి సంబందించిన డేటా అప్లోడ్స్, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు మరియు మండల వనరుల కేంద్రంలో అన్ని రకాల పనులు ఆగిపోతున్నాయని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా, కనీసం పనికి తగ్గ వేతనం లేకుండా వెట్టి చాకిరి చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఉద్యోగ సంక్షేమం దృష్ట్యా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వారికి కనీస వేతనంతో ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా తంగళ్ళపల్లి నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గం, సభ్యులు కలిశారు. ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గాన్ని శాలువాతో ఎమ్మెల్యే ఆది శీనన్న సత్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రిక విలేకరులని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిని సిరిసిల్లలోని వారి కార్యాలయంలో తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపాక ప్రణయ్ కుమార్, ఉపాధ్యక్షులు కంకణాల రాజేష్, కోశాధికారి కలకుంట్ల శ్రీనాథ్ రావు, సహాయ కార్యదర్శి దాసరి పరశురాములు, ప్రెస్ క్లబ్ సభ్యులు దొంతుల ఆంజనేయులు, రంగు శ్యామ్, కలికోట చందు, దినేష్, ప్రశాంత్, సంతోష్, పరశురాములు తదితరులున్నారు..

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

క్రీడలతో మానసికల్లా పెంపొందుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఫ్రెండ్లి పోలీస్ క్రికెట్ మ్యాచ్ శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. సిరిసిల్ల డిఎస్పీ టీం 15 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోగా 109 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 4 వికెట్స్ ను కోల్పోయి 102 పరుగులు చేయడంతో సిరిసిల్ల డిఎస్పీ టీం విజయం సాధించారు. క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లీతీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అందజేశారు. బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్ అవార్డ్ వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ్జ సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## అన్ని హాస్టల్లో ఒకే తరహా భోజనం

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఒకే తరహా భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టుగా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గురుకుల పాఠశాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి హాజరై కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒకే తరహా భోజనం అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. విద్యార్థులను పట్టించుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మునిగ లరాజు, శ్రీకాంత్, అభి, భరత్, గణేష్, శ్రీనివాస్, శ్యామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు..




## గురుపాదుకపూజ విజయవంతం చేయాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి గురుపాదుకాపూజను విజయవంతం చేయాలని వేద పండితులు వ్యాసోజుల రామ శర్మ, రాధాకృష్ణశర్మలు పిలుపునిచ్చారు. శనివారము గంభీరావుపేట మండలం లింగన్నపేట హరిహర దేవాలయం ఆవరణలో గురుపాదుకా పూజ కరపత్రాన్ని ఆవిష్కరించారు. సువర్ణ భారతి మహోత్సవాల లో భాగంగా జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి గురుపాదుకాపూజ ఆదివారం సాయంత్రం హరిహర దేవాలయంలో జరుగనున్నట్లు తెలిపారు. పాదుకాపూజ పురస్కరించుకొని గ్రామంలో పాదుకల ఊరేగింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గురుపాదుకా పూజలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తలారి అంజయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అనుకూలంగా బస్ సౌకర్యం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



ప్రయాణికులకు అనుకూలంగా బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు అన్నారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో వికలాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేశారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ జన్మదినం పురస్కరించుకొని తన సొంత ఖర్చులతో సంవత్సరం కాలం పాటు వికలాంగులకు ఉచిత బస్ పాసులను అయ్యే డబ్బులు అందివ్వగా డిఎం చేతుల మీదుగా బస్ పాసులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. దాదాపు 100 మంది వికలాంగులకు ఉచిత బస్ పాసులను అందించారు. మండల కేంద్రం నుండి ఉదయం కరీంనగర్ కు వెళ్లే నైట్ హాల్ట్ బస్ సర్వీస్ కొత్తపల్లి గ్రామంలో నైట్ హాల్ట్ చేయడం మూలంగా ప్రాంత ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ పురోహితులు డిఎం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండల కేంద్రం నుండి ఉదయం 9 గంటల ప్రాంతంలో వివిధ కార్యాలయాల పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లడానికి అందుబాటులో బస్ సౌకర్యం లేదని, బస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిఐ శ్రీ రామకృష్ణ, రిటైర్డ్ ఎస్ఐ నరసయ్య, ఒప్పంద కంట్రోలర్లు వెన్ను రవీందర్, చంద్రయ్య, కండక్టర్ మల్లేశం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా సావనపెల్లి బాలయ్య, ఉపాధ్యక్షులు గా చదల రాకేష్, గడ్డం లక్ష్మీనారాయణ, కుర్మ రాజు, ప్రధాన కార్యదర్శి గా ఆవునూరి నరేష్, కార్యదర్శులు గా కొమ్మెట పెద్ద దేవయ్య, మాంకాళి రవి, కోలపురి సురేష్, సంయుక్త కార్యదర్శులు గా బొడ్డు బాలయ్య, అక్కెనపల్లి ప్రశాంత్, కోలపురి నరేష్, కార్యవర్గ సభ్యులు గాసిరిసిల్ల మహేష్, జడల గంగారాం లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాది రానున్న రోజుల్లో ఎలాంటి కార్యక్రమాలకి పిలుపునిచ్చిన విజయవంతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మండల అధ్యక్షులు గా అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తంగళ్ళపల్లి ఇంచార్జ్ లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గుండు ప్రేమ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి, జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్, సీనియర్ నాయకులు ఆవునూరి వెంకట్రాములలు, తంగళ్లపల్లి దేవయ్య, మాట్ల మధు సిరిసిల్ల పర్శరాములు, తంగళ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు



# తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

- విద్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి - 10 ఏళ్లలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర,ప్రభాతవార్త:**విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని అందుకే వారి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు . ఈ మేరకుగంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల మెనూ ఆయన ప్రారంభించి వసతి గృహంలోని నిత్యవసర వస్తువులనుతనిఖీ చేసి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. దేశ భవిష్యత్తు తరగతిలోనే ప్రారంభమవుతుంది, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుంటూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఊహించని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం 40 డైట్ చార్జీలను పెంచిందన్నారు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1,350 రూపాయలకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు 1,100 నుండి 1,740 రూపాయలకు, ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థుల గతంలో 1500 ఉంటే 2,100 వరకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య, పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని తెలిపారు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏళ్లలో ఏమి చేయలేదని తెలిపారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ బాక్లు కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, పడ్నాల రాజన్న,బుర్గు గంగన్న,కర్ర విద్యాసాగర్ రెడ్డి,జాగిరపు శ్రీనివా సరెడ్డి, కర్ణాకర్ ,మధు, చందు, శంకర్,రోమాల రమేష్ ,కొలిపాక స్వామి ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, మంత్రి మహేందర్, మ్యాక వినోద్ పాల్గొన్నారు.

## గురుకులాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల అభ్యున్నతికి కృషి చేస్తుందని జువ్వాడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మెనూ చార్టును ప్రారంభం చేసి మాట్లాడారు విద్యార్థులకు గత ప్రభుత్వం సరిపడా మెస్ చార్జీలను అమలు చేయలేదని డైట్ చార్జీలు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు అన్ని గురుకులాలకు ఒకే చార్జీలు అమలు చేయడం అభినందనీయమని అన్నారు గత ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలకు విద్యారంగానికి పెద్దపీట వేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గురుకులాలలో నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారి కోసం వారి ఆరోగ్యం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి డైట్ చార్జీలను పెంపు చేశారని సూచించారు గురుకులాలలో చదివే ప్రతి విద్యార్థి ఉన్నతులుగా ఎదగాలని కాంక్షించారు ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి విద్యార్థులకు వేడి నీటిసదుపాయాలు కావాలని కోరగా ఆయన ఆదేశం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ 25 లీటర్ల కెపాసిటీ గల రెండు గ్లీజర్లను బహుకరిస్తున్నట్లు తెలిపారుహ ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ స్వాతి మండల ప్రత్యేక అధికారి తిరుపతి మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావు కౌన్సిలర్ పెరుమండ్ల మానస గంగాగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి త్రిపాల్ సింగ్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ యువత అధ్యక్షులు పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ ప్రారంభించిన కలెక్టర్



**మల్యాల, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థులకు పెంచిన కామన్ డైట్ మెనూను శనివారం మండలంలోని తాటిపల్లి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల అనంతరం విద్యార్థులకు డైట్ చార్జీలు పెరిగాయని అలాగే 16 సంవత్సరాల అనంతరం కాస్మెటిక్ చార్జీలు పెరిగినట్లు వివరించారు, ప్రభుత్వం వసతిగృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని, పెరిగిన డైట్ కాస్మటిక్ చార్జీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, కాగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ, 20 లక్షలు మంజూరైనట్లు త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్, తహసిల్దార్ మునిందర్, డిప్యూటీ త హ సిల్దార్ నీతు, గిర్ధవార్ తిరుపతి, గురుకుల ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు.

# పారమితలో వార్షికోత్సవ వేడుకలు






**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో " ఆలయ " అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు.. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృతుల సమ్మేళనం అనే అంశం ఆధారంగా జరిగిన "అలయ" అనే ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా భారత దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతులు ప్రతిబింబించేలా, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర గొప్పతనం గురించి ప్రదర్శింపబడిన నృత్యాలు వార్షికోత్సవ అనుభవాన్ని మరింత శోభాయమానంగా ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి రూ.50,000/ , ద్వితీయ బహుమతి రూ.35,000/ , తృతీయ బహుమతి రూ.25,000,4,5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,000/ మొత్తం 5,20,000/ రూపాయల నగదు బహుమతులను ప్రసాదరావు అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఓవరాల్ ఛాంపియన్షిప్ ప్రత్యేక కార్యకలాపాలలో తరగతి ఉపాధ్యాయుల ను, ప్రసాదరావు జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యే కంగా అభినందించారు. ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్షిప్ పరీక్షను ప్రతీ సంవత్స రం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభ వం మాత్రమే కాదు, వారిలోని సృజనా త్మకత ను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసాయని తెలిపారు. ఈ వేడుకల్లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు,రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవాని, సరిత,ఉపాధ్యాయులు,వివిధ పాఠశాలల కంస్పాండెంట్లు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షునిగా చందు



**చొప్పదండ,ప్రభాతవార్త:** చొప్పదండి మండల పరిధిలో ని చాకుంట గ్రామ అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షు డిగా ముద్దం చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సం ఘం ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలను నిర్వహించగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శి సంబోదు శ్రీను ఉపాధ్యక్షులు ఎడ్ల వీరయ్య, క్యాషి యర్ సంబోదు మల్లేశం, సలహాదారుడు సంబోదు శ్రీను, సంబోదు సూరయ్య నాయకులు ఎడ్ల వెంకటయ్య ఎడ్ల అనిల్, సంబోదు శ్రీకాంత్, సంబోదు రాజయ్య, సంబోదు రాహుల్, ఎడ్ల సురేష్, ఎడ్ల శ్రీధర్, కూతురు సందీప్, సంబోదు కనకరాజు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో 50 మంది చేరిక



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల టిడిపి అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్ పార్టీని విడి శనివారం కాంగ్రెస్ పార్టీలో 50 మంది తో కలసి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తోట శ్రీనివాస్తో పాటు 50 మంది నాయకులు,కార్యకర్తలకు మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వం పల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. మండలంలోని బంజేరుపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదేలు, రామిడి తిరుమల్ రెడ్డి,నాయకులు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,మండల బక్కరెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడి,కొండ్ర సురేష్,దూలం దేవేంద్ర వీరస్వామి, కనకం కుమార్, వాల అంజిత్ రావు,గుడాల మహేందర్, రామగిరి సంతోష్, నాగిరెడ్డి, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచక గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పౌష్టికాహారంతో పాటు కాస్మోటిక్స్ అందించాలని నలభై శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల కళాశాలలో నూతన మెనును నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు గురుకులాలలో విద్యార్థుల గురించి క్రీడాకారుల గురించి ఆలోచన చేసి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని అన్నారు. హాస్టల్లో శుభ్రతను పాటించాలని కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిల్లల తల్లిదండ్రులు గురుకులంలో అందుతున్నటువంటి ఆహార పంపిణీ చూసి, స్వయంగా వాళ్లు ఆహారాన్ని తిని, సంతోషాన్ని వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. గురుకులాల్లో అనేక వసతులను ఏర్పాటు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అందరి తరపున నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే తరాల్లో కాబోయే కరదీపికలుగా విద్యార్థులు రాణించాలంటే వారికి మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నటువంటి సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ ప్రపంచ పటంలో దేశాన్ని అగ్ర భాగాన నిలిపేందుకు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు మంచి పౌష్టికారాన్ని అందించి అనేక రకాల వసతులను కల్పిస్తుందన్నారు. టీచర్లను సైతం భర్తీ చేసినటువంటి క్రమంలో విద్యార్థులు మంచిగా చదువుకొని వందకు వందశాతం మార్కులు తీసుకురావాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్ర శేఖర్, స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అధికారులు, టీచర్లు పాల్గొన్నారు.




## జీవో 29ని రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుం దని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు. మండల కేంద్రమైన తిమ్మాపూరంలో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 29వ ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11 బీసీలకు 25 పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించవారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16 కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## అచీవర్స్‌లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించారు. దాదాపు 600 మంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు, శనివారం నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి కంటిచూపుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ,అన్నా రెడ్డి, గాంధీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## మైనారిటీ గురుకులం, సిఓఇలో న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభం



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో పేద విద్యార్థులకు పోషక పౌష్టిక ఆహారం అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెంచిన మెస్ ఛార్జీల ప్రకారం కొత్త డైట్ మెనూ ప్రారంభించింది. నూతన మెనూ ప్రకారం వారం వారం విద్యార్థిని విద్యార్థులకు మెనులో రుచికరమైన నాణ్యమైన పౌష్టికాహారం అందేల రూపొందించారు. మండల కేంద్రం లోని మైనార్టీ గురుకులం, సాంఘిక సంక్షేమ ప్రతిభ కళాశాల (సిఓఇ) అలుగునూర్ యందు శుక్రవారం నాడు న్యూ డైట్ మెనూ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో న్యూ మెనూను కళాశాలలో ఎంపీఓ ఏ.సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. వీరితో పాటు ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎంపీవో సురేందర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు కళాశాలలో విద్యార్థుల వసతి, పరిసరాలను పరిశీలించినారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 500 వరకు పేరెంట్స్ హాజరయ్యారు వారికి విద్యార్థులతో పాటు మధ్యాహ్నం సహపంక్తి భోజనం నిర్వహించారు. వెజ్, నాన్ వెజ్ తో రుచికరమైన వంటలు చేయడం జరిగింది. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పెరిగిన మెస్ చార్జీలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు కళాశాల నిర్వహణపై తల్లిదండ్రులు ముఖ్య అతిథి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కొమురయ్య ప్రత్యేక అధికారి, ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మజ్దూర్ సంఘ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** భారత్ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.. శనివారం బిఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. ప్రతి కార్మికునికి బిఎంఎస్ నాయకులు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత జిల్లా కార్యవర్గంను రద్దు చేస్తూ, నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని చెప్పారు. అందులో జిల్లాఅధ్యక్షుడిగా పసుల శ్రవణ్, ఉపాధ్యక్షుడిగా నోముల ప్రసాద్ ,గోవిందుల సతీష్ నక్క అరుణ్ కుమార్, ఎం రమణయ్య, జిల్లా కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు, దేవరనేని మహేందర్ రావు, తాటికొండ తిరుపతి ,కర్ణకంటి సత్యం, కోశాధికారి పోతరవేణ కుమార్ యాదవ్ ,కార్యాలయ కార్యదర్శి మాడిశెట్టి సునీల్, సభ్యులుగా టి శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్, బీడీ మజ్దూర్ మహా సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిపెవేరు కిష్టయ్య, బీడీ మజ్దూర్ మహా సంఘ్ జిల్లా కార్యదర్శి రేణికుంట శంకర్, కంది కొండాల్‌రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్ఞాన సరస్వతి శోభాయాత్ర



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయంలో రథంపై జ్ఞాన సరస్వతి లక్ష్మీదేవి లలితా దేవి అమ్మవార్లను అలంకరించి శోభాయాత్రను నిర్వహించారు మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ ఈ శోభాయాత్రను ప్రారంభించారు ఈ శోభాయాత్ర ఆలయం నుండి వివేకానంద చౌరస్తా ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత హనుమాన్ దేవాలయం నుండి పురవీధుల గుండా కొనసాగుతూ ఆలయాన్ని చేరుకుంది జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దాండియా నృత్యాలతో ఆటపాటలతో శోభాయాత్రను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రమానందరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కొనమల దేవానంద్ కరస్పాండెంట్లు తమ్మిడి కనకరాజు నాగోతు వినోద్ కుమార్ కదారి రవికుమార్ ఒడ్నాల స్వప్న నాగరాజు గంగయ్య కుర్మాచలం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు ..శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద గత కొన్ని రోజులు గా వారి డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం ఆయన తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఎవరు ఆందోళన పడొద్దని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందన్నారు. ఉద్యోగులందరికీ న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ 50 లక్షల చెక్కుల పంపిణీ

## ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తే.. కేసులు పెడుతున్నారు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు యథాదైన అమలు చేయకపోవడంతో, వాటి గురించి ప్రశ్నిస్తే, ఏ స్థాయి వ్యక్తినైన రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ చేసి, అక్రమ కేసులు బనాయిస్తున్నారు. హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలోని అనారోగ్యంపాలై, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధికి ప్రభుత్వం నుండి వచ్చిన 50లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన సదస్సుల్లో పంపిణీ చేసారు. హుజురాబాద్ మండలానికి 16లక్షల 21వేల 500 రూపాయల చెక్కులను, జమ్మికుంట రూరల్ ప్రాంతాలకు 1లక్ష 24 వేల 500 రూపాయల చెక్కులను, జమ్మికుంట పట్టణంలో 9లక్షల 64వేల 500 రూపాయల చెక్కులను, వీణవంక మండలంలో 18లక్షల 95వేల 500



రూపాయల చెక్కులను, ఇల్లందకుంట మండలంలో 77వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా బాధ్యులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బండ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించిన బిఆర్ఎస్ నేతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్ చేస్తూ, అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని ఆయన అన్నారు.

# హుజూరాబాద్ వార్త



## నూతన మెనూ ప్రారంభం

*వీణవంక, ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ హాస్టళ్ళలో నూతనంగా ప్రవేశ పెట్టిన మెనూను శనివారం వీణవంకలోని ఎస్సీ హాస్టల్ లో వీణవంక ఎంపిడిఓ శ్రీధర్ ప్రత్యేక అధికారిగా పాల్గొని నూతన మెనూను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, విద్యార్థుల తల్లి దండ్రులు, హాస్టల్ వార్డెన్, పంచాయతి కార్యదర్శి యశోద పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి పూజలు.

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో, కొత్తపల్లిలోని అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం శ్రీ దత్తాత్రేయ స్వామి సందర్భంగా వందలాది మంది అయ్యప్ప స్వాములు, ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, సిరిమల్లె జయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయంలోని మేడి వృక్షం వద్ద దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని అలంకరించి, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర మూడు రూపాలలో ఉన్న గురువుదేవుడు దత్తాత్రేయ స్వామిని పూజించిన భక్తులకు వారి జీవితమే కొంగు బంగారం అవుతుందని జయేందర్ గురుస్వామి వివరించారు. కర్ణాటక రాష్ట్రంలోని గణగాపూర్, దత్తపీటం నుండి నూతనంగా తీసుకువచ్చిన పాదుకలను కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, వందలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దత్తజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అయ్యప్ప గురుస్వాములు ముక్కె వీరరాజు గురుస్వామి, ఎలిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి, ఒల్లాల



జగదీశ్వర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, అశోక్ గురుస్వామి, శ్రీధర్ గురుస్వామి, మురళి గురుస్వామి, తిరుపతిరెడ్డి స్వామితో వందలాది మంది అయ్యప్ప సా ్వములు దత్తజయంతి వేడుకల్లో పాల్గొని, పూజలు నిర్వహించారు.

## వైభవంగా అరట్టు వేడుకలు

*హుజురాబాద్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి అరట్టు వేడుకలను శనివారం ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని అందంగా అలంకరించిన రథంపై మేళతాళాలతో, నృత్యాలతో భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు నిర్వహించారు. రథం ముందు పేట తుళ్లి చేస్తూ, భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకున్నారు. కొత్తపల్లిలోని శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయం వద్ద స్వామి వారికి పంచామృతాలతో అభిషేకించి చక్ర స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు, గురు స్వాములు, మాల ధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడలతోనే ఆరోగ్యం

*వీణవంక, ప్రభాత వార్త:*

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటారని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. శనివారం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో ట్రినిటి ఇంటర్ స్కూల్ ఆటల పోటీ లు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, మండల విద్యాధికారి శోభారాణి లు హాజరై జ్యోతి వెలిగించి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలోని యువతకు 15 సంవత్సరాల లోపు పిల్లలకు బిపి, షుగర్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, అందుకని ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల అభ్యాసము చేయాలని సూచించారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపు, ఓటమి లు సమానంగా భావించాలన్నారు. **-- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...**

నేటి సమాజం యువత పై ఆధారపడి ఉన్నందున మత్తు పదార్థాలు




వినియోగించకుండా దూరంగా ఉండాలని అన్నారు. దీనికి ముందు మత్తు పదార్థాలు వినియోగము పై జరిగే అనార్థాల పై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఎస్ఐ తోట తిరుపతి, ట్రైనీ ఎస్ఐ భార్గవ్, కేరళ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్, సేంట్ పీటర్స్ టౌన్ షిప్ జోసెఫ్, ట్రినిటీ స్కూల్ కరస్పాండెంట్ జాన్ థామస్, కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ కుమార్ తో విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు పొనగంటి బుచ్చన్న అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సుంకరి రమేష్,మొలుగూరి సదయ్య, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు న్యాయం చేయాలి

*హుజురాబాద్, ప్రభాత వార్త:*

బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్న వారికి ఆరు లక్షలు, స్థలం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో 40 శాతం కేటాయించి న్యాయం చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని, ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో పూరి గుడిసెలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్న వారికి ఆరు లక్షల రూపాయల చొప్పున 40 శాతం కేటాయించాల్సిందిగా కోరారు. స్థలం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో కూడా 40 శాతం కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు తమ సమస్యను మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డికి వివరించి నిరుపేద బేడ బుడగ జంగాలను ఆదుకోవాలని అన్నారు. గతంలో ఇచ్చిన పలు హామీలను కూడా నెరవేర్చి ఎస్సి ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు పాల్గొన్నారు.



# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్‌కు శ్రీకారం

**-కాస్మెటిక్, డైట్ చార్జీలను పెంచిన కాంగ్రెస్**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:





పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం డైట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మండలంలోని గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల , భూపతి పూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర బీసీ గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి నూతన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఖజానా పై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకుల పాఠశాలలా రిజినల్ కో ఆర్డినేటర్ అంజలి , గర్రెపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గిరిజ, భూపతిపూర్ ఎం జె పి కళాశాల ప్రిన్సిపాల్ రాజేశం, తహసీల్దార్, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం పలు గ్రామాలకు చెందిన 15 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు15,01,740 / రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపలి ్లశాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. వివాహం జరిపిన కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ 500 బోనస్ తో పాటు సంక్రాంతికి రైతు భరోసా అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ్నలో వడ్ల గింజ కట్టింగ్ లేకుండా కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసామన్నారు. యాసంగిలో సన్నవడ్లు సాగు చేసుకున్న రైతులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ అందిస్తుం దన్నారు.సంక్రాంతి తర్వాత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందన్నారు స్థానిక తాసిల్దార్ నూతన భవన నిర్మాణానికి 50 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ వకీల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్



రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# చీకటి కోణాలు బహిర్గతం చేసి దళారులను శిక్షించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశానికి వెలుగులు అందిస్తున్న ఎన్టీపీసీ దందా నడుపుతున్న దళారులను చీకటి కోణాలను బహిర్గతం చేసి శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. రామగుండం ఇండస్ట్రీయల్ వర్కర్ ్స యూనియన్ కమిటీ సమావేశం ఎన్టీపీసీ సిఐటియు కార్యాలయంలో గీట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో కాంట్రాక్ట్ ఉద్యోగా నియామకానికి మూడు నుంచి ఐదు లక్షల రూపాయలు వసూలు చేసి నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న దళారులను దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దందాలో ఎన్టీపీసీ అధికారులు, కాంట్రాక్టర్లు, ఒక ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుని ప్రమేయం ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయని ఆరోపించారు. వెంటనే దళారులను శిక్షించి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు నాంసాని శంకర్, డి.రాఘవ రెడ్డి, ఎండి.యాకుబ్, కె.మల్లేష్, ఎండి.షమీం, ఎ.శంకర్, కనకయ్య, పురుషోత్తం తదితరులున్నారు.




# దేశ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తున్న కెవి విద్యార్థులు

**– ఎన్టీపీసీ రామగుండం కెవి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శోభన్ బాబు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రీయ విద్యాలయంలో చదివే పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తున్నారని, అది తమ సంస్థకు ఎంతో గర్వకారణమని ఎన్టీపీసీ రామగుండం కెవి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శోభన్ బాబు అన్నారు. ఎన్టీపీసీ జ్యోతినగర్ కేంద్రీయ విద్యాలయంలో 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 1963లో 20 రెజిమెంటల్ స్కూల్స్‌తో ప్రారంభించబడిన కేంద్రీయ విద్యాలయం ప్రస్తుతం 1256 విద్యాలయాలతో 25 రీజియన్‌లుగా 56వేల మంది సిబ్బందితో 13,56,000 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తుందని అన్నారు. దీనికి వెనుక కేంద్రీయ విద్యాలయ సిబ్బంది చేసిన అంకిత భావంతో కూడిన కృషి ఉందని అన్నారు. 2010లో వచ్చిన విద్యా హక్కు చట్టం కింద మొదటి తరగతి ప్రవేశాలలో 25శాతం సీట్లు స్థానిక వెనుకబడిన తరగతుల వారి పిల్లలకు అడ్మిషన్లు ఇస్తున్నట్లుగా, ఈ అవకాశాన్ని స్థానికులు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఎన్టీపీసీ కెవిలో సేవలందించి పదవీ విరమణ పొందిన రత్నాకర్ రెడ్డి, వామనమూర్తి, పులి చేరాలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆహుతులను అలరించాయి.



# పెద్దపల్లి వార్త



## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సిపిఐ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తూ జీవనం గడుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యూలర్ చేయాలని, అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాలకు జీవో ఇచ్చి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భద్రతతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించేందుకు కృషి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సమష్టిగా అందరూ భద్రతతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని మల్టీడిపార్ట్‌మెంల్ కమిటీ కన్వీనర్ గుంజపడుగు రఘుపతి అన్నారు. సింగరేణి ఆర్జి 3 ఏరియాలోని ఓసిపి 1 బేస్ వర్క్‌షాప్‌లో శనివారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో యంత్రాలను వినియోగించి నిర్దేశిత లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మల్టీడిపార్ట్‌మెంటల్ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై మాట్లాడి, ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, జి.శ్రీనివాస రావు, అధికారులు పి.శ్రీనివాసులు, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, జె.రాజశేఖర్, ఉదయ్ భాస్కర్, కాశివిశ్వేశ్వర రావు, వి.సునీల్ తదితరులున్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన

**- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగు తుందని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి అన్నారు. రామగుండం నియోజక వర్గంలో మహాత్మ జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ కామన్ డైట్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏనాడూ విద్యార్థులను పట్టించుకున్న పాపనపోలేదని, విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచమని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరిన పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో సుమారు 100 నుంచి 200శాతం వరకు విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించే ఉపాధ్యాయులు విద్యావంతులై ఉంటారని, తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు, ప్రజాప్ర తినిధులు, నాయ కులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# గురుకులాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

..మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల అభ్యున్నతికి కృషి చేస్తుందని జువ్వాడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మెనూ చార్టును ప్రారంభం చేసి మాట్లాడారు విద్యార్థులకు గత ప్రభుత్వం సరిపడా మెస్ చార్జీలను అమలు చేయలేదని డైట్ చార్జీలు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు అన్ని గురుకులాలకు ఒకే చార్జీలు అమలు చేయడం అభినందనీయమని అన్నారు గత ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలకు విద్యారంగానికి పెద్దపీట వేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గురుకులాలలో నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారి కోసం వారి ఆరోగ్యం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి డైట్ చార్జీలను పెంపు చేశారని సూచించారు గురుకులాలలో చదివే ప్రతి విద్యార్థి ఉన్నతులుగా ఎదగాలని కాంక్షించారు ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి విద్యార్థులకు వేడి నీటిసదుపాయాలు కావాలని కోరగా ఆయన ఆదేశం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ 25 లీటర్ల కెపాసిటీ గల రెండు గ్లీజర్లను బహుకరిస్తున్నట్లు తెలిపారుహ ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ స్వాతి మండల ప్రత్యేక అధికారి తిరుపతి మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావు కౌన్సిలర్ పెరుమండ్ల మానస గంగాగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి త్రిపాల్ సింగ్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ యువత అధ్యక్షులు పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

..విద్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి..

**10 ఏళ్లలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం**

..విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర ప్రభాతవార్త** విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని అందుకే వారి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు . ఈ మేరకుగంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల మెనూ ఆయన ప్రారంభించి వసతి గృహంలోని నిత్యవసర వస్తువులను తనిఖీ చేసి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. దేశ భవిష్యత్తు తరగతిలోనే ప్రారంభమవుతుంది, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుంటూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఊహించని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం 40 డైట్ చార్జీలను పెంచిందన్నారు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1,350 రూపాయలకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు 1,100 నుండి 1,740 రూపాయలకు, ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థుల గతంలో 1500 ఉంటే 2,100 వరకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య, పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని తెలిపారు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏళ్లలో ఏమి చేయలేదని తెలిపారు రానున్న రోజుల్లో విద్యావ్యవస్థలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ బాక్లు కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య , రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, పడ్నాల రాజన్న,బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,జాగిరపు శ్రీనివాసరెడ్డి , కర్ణాకర్ ,మధు, చందు, శంకర్,రోమాల రమేష్ ,కొలిపాక స్వామి ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, మంత్రి మహేందర్, మ్యాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభించిన కలెక్టర్

మల్యాల, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థులకు పెంచిన కామన్ డైట్ మెనూ ను శనివారం మండలంలోని తాటిపల్లి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల అనంతరం విద్యార్థులకు డైట్ చార్జీలు పెరిగాయని అలాగే 16 సంవత్సరాల అనంతరం కాస్మెటిక్ చార్జీలు పెరిగినట్లు వివరించారు, ప్రభుత్వం వసతిగృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని, పెరిగిన డైట్ కాస్మటిక్ చార్జీల ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, కాగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ, 20 లక్షలు మంజూరైనట్లు త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు, అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్, తహసిల్దార్ మునిందర్, డిప్యూటీ త హ సిల్దార్ నీతు, గిర్ధవార్ తిరుపతి, గురుకుల ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు

# అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షునిగా ముద్దం చందు


చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల పరిధిలోని చాకుంట గ్రామ అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షుడిగా ముద్దం చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలను నిర్వహించగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శి సంబోదు శ్రీను ఉపాధ్యక్షులు ఎడ్ల వీరయ్య , క్యాషియర్ సంబోదు మల్లేశం , సలహాదారుడు సంబోదు శ్రీను , సంబోదు సూరయ్య నాయకులు ఎడ్ల వెంకటయ్య ఎడ్ల అనిల్ , సంబోదు శ్రీకాంత్ , సంబోదు రాజయ్య, సంబోదు రాహుల్, ఎడ్ల సురేష్, ఎడ్ల శ్రీధర్ , కూతురు సందీప్, సంబోదు కనకరాజు , తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం మ్యా డం పల్లి లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కూలి సజీవ దహనం అయిన ఘాతం తిరుపతి కుటుంబాన్ని శనివారం చొప్పదండి ఎమ్మెల్యే పరామర్శించారు, ఈ సందర్భంగా తన సానుభూతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని తెలిపారు, ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులకు రూ,10 వేల ఆర్థిక సాయం అందించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, సతీష్ రెడ్డి, తిరుపతి, ప్రవీణ్, అనిల్, ప్రకాష్ రెడ్డి, లక్ష్మణ చారి, హరినాథ్ పాల్గొన్నారు

# ఘనంగా జ్ఞాన సరస్వతి శోభాయాత్ర

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు నిర్వ హించిన శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయంలో రథంపై జ్ఞాన సరస్వతి లక్ష్మీదేవి లలితా దేవి అమ్మవార్లను అలంకరించి శోభయాత్రను నిర్వహించారు మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ ఈ శోభాయాత్రను ప్రారంభించారు ఈ శోభాయాత్ర ఆలయం నుండి వివేకానంద చౌరస్తా ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత హనుమాన్ దేవాలయం నుండి పురవీధుల గుండా కొనసాగుతూ ఆలయాన్ని చేరుకుంది జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దాండియా నృత్యాలతో ఆటపాటలతో శోభయాత్రను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రమానందరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కోశాధికారి కొనమల దేవానంద్ కరస్పాండెంట్లు తమ్ముడి కనకరాజు నాగోతు వినోద్ కుమార్ కడారి రవికుమార్ ఒడ్నాల స్వప్న నాగరాజు గంగయ్య కుర్మాచలం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి కే. భీమేష్ అన్నారు. జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం వారు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జి లు, కాస్మొటిక్ చార్జీలు పెంచినందున ఆ వివరాలను విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఈ సమాచారం పంచుకోవడం మెనూ చార్ట్ నీ ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో శిక్షణ పొందిన అధ్యాపకులు, విద్యార్థులకు విద్యా బోధన చేస్తారని తెలిపారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి సోషల్ వెల్ఫేర్, బాలికల గురుకుల పాఠశాల, కాలేజ్, గంద్రపల్లి కాలేజి ప్రిన్సిపాల్ ఇందిరా, జమ్మికుంట హాస్టల్ వార్డెన్ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లో నాణ్యమైన ఆహారం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కామన్ డైట్ మెనూ ప్రారంభించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



మన ఇంట్లో పిల్లలకు ఏ విధంగా ఆహారం అందిస్తున్నామో... అదేవిధంగా ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కామన్ డైట్ కార్యక్రమాన్ని శనివారం వేములవాడలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ స్కూల్ (గర్ల్స్ మానాల)లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం, కూరగాయలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న 8లక్షల మందికి బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల్లో ఒకే రకమైన డైట్‌ను నేడు ప్రారంభం చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40శాతం డైట్ ఛార్జీలు, 200శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. విద్యార్థులను సరిగ్గా పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుం టుందని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పిల్లల్లో దాగున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్స హించాలని కోరారు. పాఠశాలలోనే 15 మంది విద్యార్థులకు ఒక గ్రూప్‌గా తీసుకొని వారు సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ, మానసికంగా బలంగా ఉంటూ రాబోయే కాలంలో తెలంగాణ అభివృద్ధిలోభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, తహశీల్దార్ మహేష్, సిఐ వీర ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా ఆరెట్టు మహోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆరెట్టు మహోత్సవ వేడుకలు శనివారం కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలపై అయ్యప్ప స్వామి చల్లని దీవెనలుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, రైతులు పంటలు, పాడి పశువులతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు.

## లైసెన్స్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్ఐ అశోక్**

రుద్రంగి ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో నిర్వహిస్తున్న ద్విచక్ర వాహన లైసెన్స్ మేళను రుద్రంగి మండలంలో లైసెన్స్ లేని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి ఎస్ఐ అశోక్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకుల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో వాహన లైసెన్స్ మేళను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల యువతి, యువకులు డిసెంబర్ 19వ తేది సాయంత్రం 5గంటల లోపు పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లాశాఖ డిమాండ్ చేసింది...ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను కనీస వేతన స్కేలు మంజూరు చేసి సౌకర్యాలు కల్పించాలని కోరారు న్యాయబద్ధంగా కోరుతున్న ఈ డిమాండ్ పరిష్కరించాలని కోరారు.. విద్యాశాఖలో రేయింబవళ్లు కష్టపడుతున్న కష్టపడుతున్న ఉద్యోగులను వేతనాలు పెంచి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర తపస్ రాష్ట్ర సహాధ్యక్షులు ఐలేని నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లాల రాజశేఖర్, గంగారెడ్డి,శ్రీధర్ ..తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో ఉద్యోగం సాధించిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది ఇద్దరు యువకులు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ విభాగంలో ఉద్యోగాలు సాధించారని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన అరవింద్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, కోనరావు పేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన రాకేష్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగాలలో ఇటీవల జరిగిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష లో అర్హత సాధించి ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది యువకులు ఉద్యోగాలు సాధించారని యువకులు సమయం వృధా చేయకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా ఉన్నత లక్ష్యం పెట్టుకొని దాని కోసం ప్రయత్నం చేసి విజయం సాధించాలని కోరారు. అభ్యర్థులు మాట్లాడుతూ.... దేశం కోసం తమ వంతు బాధ్యతని నిర్వహిస్తాం అని, మాకు అన్ని విధాలుగా సహకారం అందించిన కానిస్టేబుల్ రాజశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాజశేఖర్ ని, ఉద్యోగం సాధించిన యువకులను వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి అభినందించారు.

## మినీ గురుకుల పాఠశాలలో మెనూ ప్రారంభం

రాయికల్ ప్రభాతవార్త :

మండలంలోని ఒడ్డే లింగాపూర్ గ్రామంలో గల మినీ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క మెనూ ప్రారంభ బాధ్యులుగా మండల తాహశీల్దారు కయ్యూం గారు వ్యవహరిస్తూ ప్రారంభించడం జరిగింది. గత ఏడు సంవత్సరాల తర్వాత ఆహారం కోసం 22 రూపాయలు ఒక్కరికి ఉన్న దానిని 44 గా పెంచడం జరిగింది అలాగే కాస్మోటిక్ కోసం ఇచ్చేటువంటి 55 రూపాయలను 175 రూపాయలు పెంచడం జరిగింది. ఏ దేశంలో ఈ స్థాయి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్కు ఒకే పద్ధతి విధానాన్ని అమలు చేసి ప్రారంభాన్ని ఒక పండుగ వాతావరణంగా జరపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి పిల్లలు మరియు వారి యొక్క తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ హెచ్ ఎం శ్రీలత గారు ఆర్ఐ పద్మ అయ్యగారు పి ఆర్ ఏ ప్రసాద్ గారు తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి గారు పంచాయతీ సెక్రటరీ గ్రామ పెద్దలు డిఎస్ గౌడ్ శంకర్ నాయక్ తిరుపతి నాయక్ నరేందర్ నాయక్ గంగాధర్ నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. తదుపరి పిల్లల నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అధికారులు పిల్లలతో కూర్చొని భోజనం చేశారు.

## నేడు శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి కళ్యాణం

చందుర్తి,డిసెంబర్14(ప్రభాత వార్త :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్ తెలిపారు.ఈ కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు,ప్రతి ఏటా మార్గశిరాధి పాల్గున మాస బహుళ పంచమి ఉదయం 11: 30 నిమిషాలకు స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు భద్రయ్య శర్మ తెలిపారు, స్వామివారి కల్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

చందుర్తి డిసెంబర్ 14 ప్రభాతవార్త



విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు, మోడల్ స్కూల్లో డైట్ చార్జీలు పెంచగా విద్యార్థుల అందరికీ ఒకే మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రభుత్వం ఆలోచించిందన్నారు, విద్యార్థులకు పౌష్టికాహారం, చికెన్ రైస్,, వారానికి ఐదుసార్లు కోడిగుడ్లతో భోజనం అందించేందుకు కృషి చేస్తుందన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క భోజనాన్ని పరిశీలించి ఏమైనా లోపాలుంటే వసతి గృహ అధికారుల దృష్టికి తేవాలన్నారు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల బలోపేతం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, ఎనిమిది సంవత్సరాల తర్వాత డైట్ జార్జిలు 40 . 16 సంవత్సరాల తర్వాత కాస్మోటిక్ చార్జీలను 200 ప్రభుత్వం పెంచిందన్నారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపి డీవో ప్రదీప్ నాయకులు పులి సత్యం గౌడ్,గొట్టె ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ చే లకల తిరుపతి, ఎంపీడీఓ నటరాజు ప్రారంభించినట్లు సంక్షేమ వసతిగృహ అధికారి రవీంద్ర స్వామి తెలిపారు. చందుర్తి, రుద్రంగి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను చూసి వసతి గృహాధికారి రవీంద్ర స్వామిని అధికారులు అభినందించారు.

## కామన్ డైట్ మెనూను ప్రారంభించిన అధికారులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన న్యూ కామన్ డైట్ కార్యక్రమాన్ని ఎంపీడీఓ నటరాజ్, సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంట గది, బియ్యం, కూరగాయలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, పిడుగు లచ్చిరెడ్డి, దాసరి గంగరాజు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు

# పదేళ్లు దోచుకొని దాచుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట

- మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే నైతిక హక్కు లేదు
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త



గడిచిన పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గంలో అందిన కాడికి దోచుకుని దాచుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉంటూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే నైతిక హక్కు లేదని మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత పదిసంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేశాదని అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి ఇవ్వలేదని దళితులకు ధళితబందు, బిసిలకు బిసి బందు అందరికి ఇవ్వలేదని డబల్‌బెడ్‌రూం సంగతి మరిచిపోయారని వారు అన్నారు. వీటన్నింటిని బిఆర్ఎస్ నాయకులపై ఎన్ని పోలీసు కేసులుపెట్టాలని వారు అన్నారు. అదేవిధంగా పుట్ట మదు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎమ్మెల్యేగా కాకముందు ఉన్న ఆస్తి ప్రస్తుతం ఉన్న ఆస్తులను ప్రజల ముందు ఉంచాలాన్నారు. కేవలం పది సంవత్సరాల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టుపేరుతో వందల కోట్లు సంపాదించటంతో వందల ఎకరాల ఫాంహౌజ్, చేపల చెరువులు, రాజగృహ కట్టుకున్నాడని ఇవన్ని ప్రజల సోమ్ముకాదా అన్నారు. నియోజకవర్గం ప్రజలు అన్ని గమనిస్తుంటారని అందుచేతనే పుట్ట మధును ఇంటికి పరిమితం చేశారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి నియోజకవర్గంలో రోడ్లను ఎందుకు వేయించలేకపోయావని వారు ప్రశ్నించారు. కేవలం సంపాదనే ధ్యేయంగా పనిచేసిన పుట్ట మదు ప్రజల గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఓడేడ్ వంతెన తాడిచెర్ల రోడ్డు ను వెంటనే పూర్తిచేయాలనటం సిగ్గుచే టన్నారు. పదేళ్లు బిఆర్ఎస్ నాయకులకు ఈ పనులు కనిపించలేదా అన్నారు. మంథని నియోజకవర్గంలో80శాతం ఉన్న బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల కోసం తమ నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం పనిచేస్తాడని అన్నారు. జెఎన్‌టియులోపని చేసిన దళితుల ఉద్యోగాలు తీసినపుడు దళితులు గుర్తురాలేదా అన్నారు. పుట్ట మదు నీతి నిజాయితీ గురించి మాట్లాడుతే దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుతుందని అన్నారు. నియోజకవర్గంలో అన్ని కులాల వారు కలసిమెలసి ఉంటే వారిమద్య చిచ్చుపెట్టే విధంగా పుట్ట మదు బ్రాహ్మణ సామాజిక వర్గం మీద తప్పుడు కూతలు కూస్తున్నాడని మరోసారి బ్రాహ్మణుల గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రాహ్మణులతో పుట్ట మదు ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, సాదుల శ్రీకాంత్, కెక్కెర్ల సందీప్, దొరగొర్ల శ్రీనివాస్‌యాదవ్,పెరుగు తేజ, అక్కపాక సది, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గురుకులాలు అభివృద్ధి

### మంథని మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండ్రి రమాదేవి సురేష్ రెడ్డి

మంథనిరూరల్ ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గురుకులాలు అభివృద్ధి జరుగుతుందని, పౌష్టికాహారం ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గంలో విద్యాలయాల సమస్య తీరుస్తమని, గురుకులాలను చూసి అందరూ గర్వంగా ఉన్నారని మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండ్రి రమాదేవి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథనిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన కామన్ డైట్ మెన్ మెస్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఛైర్ పర్సన్ పెండ్రి రమాదేవి సురేష్ రెడ్డి, ఏడిఏ అంజని మిశ్రా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్ అతిథులను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కామన్ డైట్ మెనూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి పెండ్రి రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల గురించి నిత్యం ఆలోచన చేస్తున్నారని



అన్నారు. విద్యార్థులు పౌష్టికం ఆహారం అందుకుంటేనే చదువుపైనా శ్రద్ధ వహిస్తారని, విద్యార్థుల కోసం అనునిత్యం పనిచేసేందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతరావు, వికే రవి, భోధన భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు అవకాశాలను వినియోగిస్తూ గొప్ప స్థాయికి ఎదగాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

మంథనిరూరల్ ప్రభాతవార్త :



మంథనిలోని ఎస్సి రెసిడెన్షియల్ బాలికల హస్టల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా వ్యవసాయ అధికారి రెసిడెన్షియల్ విద్యాల యాలో ఉన్న సదుపాయాలను వినియోగిస్తూ విద్యార్థినులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి మంథని లోని ఎస్సి రెసిడెన్షియల్ బాలికల కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్య బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను, కాస్మెటిక్ చార్జీలను జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు కలిగించకుండా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని అన్నారు. ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికాబద్ధంగా శ్రమించాలని, ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురు సహాయం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు. స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసే ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో రన్నర్స్ గా కాకతీయ విద్యార్థులు

రామగిరి ప్రభాతవార్త :

జె ఎన్ టీ యు కళాశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో వాలీబాల్ జూనియర్స్ విభాగం లో కాకతీయ పాఠశాల కు చెందిన ఈశ్వర్ టీం రన్నర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని, విద్యార్థులందరు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ వెలిశోజు శ్రీధర్ తెలిపారు. రన్నర్స్ గా నిలిచిన టీమ్ కు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో మెడల్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమం లో పి ఇ టి. రంజిత్ తో పాటు ఉపాధ్యాయులు మమత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మంథని వార్త



# ఓ.సి.పి2 ఉపరితల గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ భైద్య మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. తదుపరి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసీఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, ఎల్.దయాకర్, యం.ప్రసాద్, పి.ఆదినారాయణ, యం.మురళీకృష్ణ, యం.డి.మొహిద్దీన్ సాధిక్, ఆర్.వేంకటేశ్వర్లు, కత్తులరాజు, పిట్ సెక్రెటరీలు కె.వెంకటస్వామి, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మంకీకి కావాలి.. మజా

రామగిరి ప్రభాతవార్త :



వనం వీడి జనావాసాల్లో యథేచ్ఛగా సంచరిస్తున్న వానరాలు మనుషులను అనుకరిస్తున్నాయి. పండ్లు, కాయలే కాదు.. మాకు కూల్ డ్రింక్ కూడా కావాలి.. అనేలా ఇలా మజా తాగుతూ రుచిని ఆస్వాదిస్తున్నాయి. వానరం మజా తాగిన దృశ్యాన్ని చూసిన జనం ముక్కున వేలేసుకుంటున్నారు. శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఓ వానరం మజాను కిరాణం నుండి తస్కరించి గోడపై ఎంచక్కా సేవిస్తూ ఇలా కెమెరాకు చిక్కింది. స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వ పక్షాన మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లోని విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను చార్జీలు పెంచినందున, ధర్మపురి లోని మైనార్టీ పాఠశాల, మహాత్మ జ్యోతి బాపులే డిగ్రీ కళాశాల, మండలంలోని మగ్గిడి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన డైట్ మెనూ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుతున్న పేద విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పాఠశాలల్లో కొన్ని సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, త్వరలో వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం మండలంలోని జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ పంపు ను ఆయన ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, జైన సహకార సంఘం అధ్యక్షుడు సౌళ్ల నరేష్, సహకార సంఘం జిల్లా అధికారి మనోజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, సంగ నరసింహులు, రంగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా జలంధర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ గొల్లపల్లి మండల అధ్యక్షులుగా మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ గోస్కుల జలంధర్ ను నియమిస్తూ శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లు జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జలంధర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షునిగా నియమించిన,మాజీ మంత్రి ఈశ్వర్,జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, ఏం ఎల్ సి ఎల్ రమణ,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆదేశాలను పాటిస్తూ నాయకుల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జలంధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు

## యువతి వివాహానికి ఆర్థిక సాయం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న జంగిలి రాజయ్య కుమార్తె వివాహం ఈనెల 18 జరగనుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న లింగారెడ్డి వివాహ ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా 3000 రూపాయలు అందజేశారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాసెట్టి గంగాధర్, జంగిలి వెంకటి తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ దీ ప్రకాష్

బుగ్గారం ప్రభాతవార్త 14 డిసెంబర్ :



జగిత్యాల జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారి/మండల పంచా యతి అధికారి షేక్ అఫ్జల్ మియా పంచాయతీ కార్యదర్శి అక్బర్ హాస్టల్ వార్డెన్ ఒకే విధమైన ఆహార పథకం ప్రారంభించారు. అంతేకాకుండా వ్యక్తిగత అలంకార ఛార్జీలు పెంపు చేయడం జరిగింది . పేరెంట్స్ మీటింగ్ మరియు వంట గది , వాటర్ ప్లాంట్ పరిశీలించిడం చారు విద్యార్థుల కు స్పోర్ట్స్ కిట్స్, షూస్, చెప్పల్స్, ఫ్రూట్ పంపిణీ చేయడం చేశారు. పేరెంట్స్ విద్యార్థుల తో అధికారులు కలిసి భోజనం చేయడం జరిగింది

## దుప్పట్ల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో శనివారం నిరుపేద వృద్ధులకు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరగొండ సత్యనారాయణ గౌడ్ , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రమేష్ గౌడ్ ,శ్యాంసుందర్ రెడ్డి, కుంటాల బాబు, చేని నాగరాజు, దాసరి రాములు , అగ్గిమల్ల మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు



## వసతి గృహాలకు డైట్ .. కాస్మొటిక్ చార్జీల పెంపు

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ లోని రెసిడెన్షియల్ మరియు జక్కన్నపల్లి లోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారులు మరియు మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నందిమేడారం రెసిడెన్సల్ పాఠశాలను సందర్శించి మండల నాయకులతో కలిసి డైట్ మెనును ప్రారంభించి, స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలను పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి భట్టి సంబంధిత శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామనీ, రాష్ట్రంలో విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచాలని సంకల్పించి రాష్ట్రం పైన అదనంగా భారం పడుతుందని తెలిసినప్పటికీ డైట్ చార్జీలను పెంచడం జరిగిందని,ఈ సందర్భంగా 3 వ తరగతి నుండి 7 వ తరగతి వరకు నెలకు 950 గా ఉన్న డైట్ చార్జీలను 1330 గా మరియు 8వ తరగతి నుండి 10 వ తరగతి వరకు నెలకు 1100 గా డైట్ చార్జీలను 1540 గా ఇంటర్ నుండి పిజి వరకు 1500 గా ఉన్న డైట్ చార్జీలను 2100 గా పెంచడం జరిగిందని,గత ప్రభుత్వంలో గురుకులాలను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల గురించి పట్టించుకోలేదని,ప్రిన్సిపల్స్ కూడా డైట్ మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించే విధంగా బాధ్యత తీసుకోవాలని,గెలువక ముందు మేము హాస్టల్ కి వస్తే కనీసం లోపలికి అనుమతించలేదని,కానీ మన ప్రభుత్వంలో డైట్ చార్జీలను పెంచి పిల్లలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని,విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలనీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

బుగ్గారం ప్రభాతవార్త 14 డిసెంబర్:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని బుగ్గారం జడ్పీహెచ్ఎస్ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుంది , తేదీ 16/12/2024 నుండి 17/12/2024 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుంది కార్యక్రమంలో కబడ్డీ మరియు వాలీబాల్, బ్యాట్మెంటన్, రన్నింగ్ రేస్ , షార్ట్పుట్ క్రీడలు నిర్వహిస్తారు , ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్టులకు స్పోర్ట్స్ కిట్ మరియు మెడల్స్ సెంట్రల్ ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్ ఇవ్వబడును , వివరాల కోసం కోసం ఫోన్ నెంబర్ 8978583002, మారం గణేష్ నెహ్రూ యువ కేంద్రం వాలంటరీ, సుంకం ప్రశాంత్ ఫోన్ నెంబర్ 96667 17143 ఫోన్ చేసి వారిని సంప్రదించగలరు

## గోవిందుపల్లె లో ఉచిత పశు వైద్య శిబిరం

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో ఎన్ సత్య ప్రసాద్ రెడ్డి,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలంలోని గోవిందు పల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ పశు సంపద పెంచడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన సెక్స్ సోర్టెడ్ సెమెన్ (లింగ నిర్ధారణ అయిన వీర్యం) గేదెలకు వేయించడం వల్ల కేవలం ఆడదూడలే పుడతాయని దీంతో రైతులు పాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.ఈ శిబిరంలో 150 పశువులకు గాను ఎదకురాని 57 గేదెలకు గర్భసంచి పరీక్షలు నిర్వహించారు నాలుగు గేదెలకు కృత్రిమ గర్భధారణ చేశారు ఇతర గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రవీందర్, సూపర్వైజర్ పాదుల్లా, వీఎల్ఓ మధుసూదన్ శ్రీకాంత్ రైతులు మూస్కు మల్లారెడ్డి, ఇప్ప మల్లేష్, మహేష్, తిరుపతి రెడ్డి, రమేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## డైట్ మెనూను ప్రారంభించిన తహశీల్దార్

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో మండల తహశీల్దార్ రవికాంత్ పాల్గొని నూతన డైట్ మెను ను ప్రారంభించారు,కొత్త డైట్ మెను ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి తహశీల్దార్ రవికాంత్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం తహశీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ,పేద వర్గాల విద్యార్థులకు పోషకాహారం అందించడానికి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కొత్త ఆహార మెనూ వల్ల విద్యార్థులకు పోషకాహారంతో పాటు రుచికరమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం డైట్, కాస్మోటిక్,చార్జీలు 37 తరగతుల వారికి 950 నుండి 1330 వరకు,అలాగే 810 తరగతుల వారికి1100 నుండి 1540 వరకు, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు , ప్రభుత్వం పెంచిన నూతన డైట్ మెను పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి అప్సర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆలయ మెట్లు ప్రారంభోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని బతికపల్లి కొప్పేరువు గుట్ట భక్తాంజనేయ స్వామి ఆలయానికి కింది నుండి గుట్టపై పైకి రూ .10 లక్షల వ్యయంతో మెట్లు నిర్మించారు. నూతనంగా నిర్మించిన మెట్లను శనివారం దాత కట్కం అనిల్ కుమార్ సరిత, సనత్, విశ్వంత్ కరీంనగర్ వాస్తవ్యులు పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి మెట్లను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆలయ పూజారులు నాగరాజు శ్రీనివాసచార్య, దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శోభారాణి, మాజీ ఎంపిటిసి జైపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, చింతకుంట్ల శ్రీనివాస్, నిమ్మ రాజయ్య, లచ్చ గౌడ్, రవి, శంకర్, పెంట నరేందర్, బాలుసాని అనిల్ మడిగెల తిరుపతి , పోరండ్ల శ్రీనివాస్ పి. విష్ణు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది : ఒడితల ప్రణవ్






- కాస్మోటిక్, కామన్ డైట్ చార్జీల పెంపు.. హర్షణీయం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం, ప్రభుత్వం చేపట్టి వైద్య, విద్య, ఉపాది, వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన 74మంది లబ్దిదారులకు 32లక్షల 54వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రణవ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. అనంతరం హుజూరాబాద్ కేసీ క్యాంపులో ఉన్న మహాత్మ జ్యోతిరావుపులే మైనార్టీ గురుకుల పాఠశాలను అధికారులతో సందర్శించి, అక్కడి తరగతి గదులను, వారి పడక గదులను, వంట గదులను, బాత్రూమ్‌ల పరిసరాలను క్షుణంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మెస్ చార్జీల పెంచిన కార్యక్రమాని అట్టహాసంగా నిర్వహించారు. మొదట మహాత్మ జ్యోతిరావుపులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ విద్యార్థులు వారికి ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి కానీ, తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల గురుకులాలలో పేరుకుపోయిన సమస్యలను తక్షణంగా పరిష్కరించేందుకు ఎక్కడిక్కడ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం, ప్రభుత్వం నిధుల కేటాయింపుల్లో పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. విద్యార్థుల బోజన సదుపాయం, కాస్మోటిక్, కామన్ డైట్ చార్జీల పెంపు రాష్ట్రంలో చారిత్రాత్మక ఘట్టమని ప్రణవ్ అభివర్ణించారు. వసతి గృహాలలో ఉంటూ, చదువుకునే విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యనేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు ప్రణవ్ సూచించారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్ డైట్ చార్జీలు 15 సంవత్సరాలుగా పెంచలేదన్నారు. ఇప్పుడు గతంలో ఎన్నడు లేనివిధంగా గురుకులాల అభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్దికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కష్టపడుతుందన్నారు. మొదట పాఠశాలకు వచ్చిన ప్రణవ్‌ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.

**ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి.. ప్రణవ్ హితవు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితో, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు గత 10 సంవత్సరాలలో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనులను యదాది కాలంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేసిందని, ఈ అభివృద్దిని ఓర్వలేక బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఈర్షతో ప్రభుత్వం మీద బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి సంకుచిత బావాలు మానుకోవాలని కాం గ్రెస్ నేత ప్రణవ్ హితవు పలికారు. ఇప్పటికైన అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రణవ్ హెచ్చరించారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు నేరేళ్ల మహేందర్ గౌడ్, దేశిని కోటి, సుంకరి రమేష్, ఇంగ్లే రామారావు, సాహెబ్ హుస్సేన్, బాల్సాని రమేష్, దేశిని రమేష్, సుశీల, పుష్పలత, మల్లీశ్వరి, పుల్ల రాధ, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఇన్‌కంటాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఐఆర్ఎస్




**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజియన్ ఇన్‌కంటాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఐఆర్ఎస్ మితాలి మధుస్మిత శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు బి.తిరుపతి రావు కమిషనర్‌కు శేష వస్త్రం అందించి, లడ్డూ ప్రసాదం ఇచ్చారు. వీరి వెంట ప్రొటోకాల్ ఏఈవో అశోక్ ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల సాధ్యం

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మారం బాలికల మినీ గురుకుల పాఠశాల, మల్లారం సాంఘిక సంక్షేమ గురుకులంలో కామన్ డైట్ ప్రారంభం




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల ఎదుగుదల సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని బాలికల మినీ గురుకుల పాఠశాల, మల్లాపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకులాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి సందర్శించారు. ప్రభుత్వం పెంచి మెస్ ఛార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల ఎదుగుదల నమోదవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ ఛార్జీలను గణనీయంగా పెంచి, నూతనం డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. డైట్ ఛార్జీలతోపాటు గతంలో 55 రూపాయలున్న కాస్మోటిక్ చార్జీలను 175 రూపాయలకు, 75 రూపాయలను275 రూపాయలకు, 62 రూపాయల నుంచి 200 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. వారం రోజులలో పిల్లలకు ఎటువంటి భోజనం పెట్టాలో తెలియజేస్తూ పక్కా మెనూ గురుకులాలలో సామాగ్రి భద్రపరిచేందుకు స్పష్టమైన ప్రొటోకాల్ ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 8 సంవత్సరాల తరువాత డైట్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. ద్రవయోల్బణం కారణంగా ధరలు పెరగడంతో గురుకులాలలో కొంత ఆహార నాణ్యత తగ్గిందని, దీనిని గమనించిన ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలు పెంచడం వల్ల ఆహార నాణ్యత మరింత మెరుగ్గా గురుకులాల్లో అమలవుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ధర్మారంలోని బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు. మల్లారంలోని గురుకులంలో విద్యార్థులకు వేడి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ధర్మారం మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బెడ్లు అందించేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు





**క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** క్రీడలతో మానసికల్లా పెంపొందుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. ఫ్రెండ్లి పోలీస్ క్రికెట్ మ్యాచ్ శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. సిరిసిల్ల డిఎస్పీ టీం 15 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోగా 109 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 4 వికెట్స్ ను కోల్పోయి 102 పరుగులు చేయడంతో సిరిసిల్ల డిఎస్పీ టీం విజయం సాధించారు. క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ శీతీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అందజేశారు. బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్ అవార్డ్ వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆ సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా కామన్ డైట్ కార్యక్రమం

- జిల్లా అదనపు కలెక్టర్ వేణు

**మంథని - ప్రభాతవార్త:** ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్‌డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని బిసి బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెనును అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందని పిల్లల దేహదారుఢ్యం, మేధాశక్తి ఎదుగుదల నమోదుఅవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్య క్రమాలను పూర్తిగా వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అదేవిధంగావైద్యులతోసంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందేలా కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రపంచస్థాయిలో సౌకర్యాలు కల్పించే విదంగా యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. గురుకులాలకు గ్రీన్ చానల్ ద్వార వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని ఇకనుండి నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో ఉపాధ్యాయులు కూడ అదేవిధంగా చూసుకోవాలన్నారు. ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సీపతి బానయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సెయింట్ క్లేర్ విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రామగుండం ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్ షిప్‌లోని సెయింట్ క్లేర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలు విభాగాలలో సెయింట్ క్లేర్ విద్యార్థులు ఎస్.కార్తికేయ, హిమాన్షు, పి.సంజన మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ డోమినిక్ తెలిపారు. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రతన్, విజయ లక్ష్మి తదితరులున్నారు.

## నేడు సిపిఐ జనరల్ బాడీ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామిలు పాల్గొని మాట్లాడుతారని, ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ బేరర్స్, ఫిట్ కార్యదర్శులు, కార్మిక సోదరులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి స్టేడియంలో చెట్టు తొలగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో ఏపుగా పెరిగిన విషపూరితమైన ఏడాకుల పాల చెట్టును శనివారం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. నిత్యం వందలాది మంది స్టేడియంలో వాకింగ్ చేస్తుంటారని, ఈ చెట్టు ద్వారా వచ్చే గాలిని పీల్చడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో చెట్టును తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు, జిఎం లలిత్ కుమార్‌కు వాకర్స్, జిమ్‌కు వచ్చే వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఫారెస్ట్ డిజిఎం కర్ణ, జెఇ వికాస్, జర్నలిస్ట్ పందిళ్ల శ్యాంసుందర్, జిమ్ కోచ్ గడ్డం నర్సింగ్, గడ్డం శ్రీనివాస్, రాగుల రాజ్‌కుమార్, బూడిద శ్రీను, గౌరయ్య, స్వామి తదితరులున్నారు.

## బీర్పూర్ లో దొంగల బీభత్సం

**-వ్యాపారిని కొట్టి దొంగతనం**

ప్రభాతవార్త బీర్పూర్.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బీర్పూర్ గ్రామానికి చెందిన కాసం ఈశ్వరయ్య అనే వ్యాపారి శనివారం ఉదయం 5 గంటలకు నిద్ర లేచి యధావిధిగా తన యొక్క ఇళ్లకు ఉన్న గేటు తెరిచి బాత్రూం వైపు వెళ్లగా అక్కడ నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ముఖానికి మాస్కులు మంకీ క్యాపులు ధరించి ఒకేసారి తనపై చేతులతో దాడి చేసి, తన ఇంటిలోనికి తీసుకువెళ్లి తన పైన గుర్తుతెలియని ఇనుప వస్తువుతో దాడి చేసి తన ఒంటిపై మరియు తన భార్యపై దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న మొత్తం 10 తులాల బంగారు నగలను మరియు 10 తులాల వెండి మరియు తన యొక్క షాప్ లో నుండి అందాదా 10,000/ రూపాయల వరకు నగదు ఎత్తుకెళ్లినారని, తన యొక్క తలపై రక్తగాయమైనదని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఎస్సై కుమార స్వామి తెలియజేసినరు. ఈ కేసుకు సంబంధించి పూర్తి విచారణ చేస్తున్నామని విచారణ పూర్తి అయ్యేవరకు ఎవరు ఎటువంటి పుకార్లు నమ్మకూడదని ఎస్.ఐ తెలియజేశారు.

## మిల్క్ పార్లర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

కొడిమ్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామంలో ఎస్ ఆర్ కె డైరీ వారి మణికంఠ మిల్క్ పార్లర్ ను శనివారం రోజున చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, ఎస్ ఆర్ కె గ్రూప్ చైర్మన్ మారుతి, జనరల్ మేనేజర్ రాజేందర్ రావు, నాయకులు ఉల్లాల లింగ గౌడ్, గరిగంటి మల్లేశం, బొడ్డు రమేష్, చింతపంటి ఆదయ్య, చాంద్ పాషా, మహిపాల్, అనిల్, పెద్ది బీరయ్య, ఆకునూరి మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన పెద్దపల్లి ఫుడ్ బ్యాంక్ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లికి చెందిన ఓ వ్యక్తి కరీంనగర్ చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, అతనికి 4 యూనిట్ల రక్తం అత్యవసరముండగా పెద్దపల్లి ఫుడ్ బ్యాంక్ అధ్యక్షులు మంథని నర్సింగ్‌ను సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయనతోపాటు పెద్దపల్లి ఫుడ్ బ్యాంక్ సభ్యులు అడప సంతోష్, సయ్యద్ సోహెల్, మాడిశెట్టి విశ్వలు కరీంనగర్‌లోని చల్మెడ ఆసుపత్రికి వెళ్లి శనివారం 4 యూనిట్ల రక్తం దానం చేశారు. రక్తదానం చేసిన పెద్దపల్లి ఫుడ్ బ్యాంక్ నిర్వహకులను పలువురు అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను పరిష్కరించలేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్‌అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా మహాసభలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్న మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, జిపిఎఫ్ బకాయిలు వెంటనే పరిష్కరించి, త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాకు పంపించి తగిన న్యాయం చేయాలని, అలాగే మ్యూచువల్‌లో వెళ్లాలని అప్లై చేసుకున్నటువంటి ఉపాధ్యాయులకు సర్వీసు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన జిల్లా అధ్యక్షులు కె.కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా కాంపల్లి లక్ష్మణ్‌లను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గట్టు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుమార స్వామి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు తిరుపతి, ఇతర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మృతదేహం అప్పగింత

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంలో గత 11 నెలలుగా ఉంటున్న కంటి చూపు లేని వృద్ధురాలు ఎన్‌రెడ్డి లక్ష్మి (78) శనివారం మృతి చెందగా ఆమె మృతదేహాన్ని గోదావరిఖనిలోని సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీ (సిమ్స్)కి అప్పగించారు. గతంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, తన మరణానంతరం దేహ దానం చేస్తానని ఆమె అంగీకరించగా, ఆమె అంగీకారం మేరకు సిమ్స్‌కు ఆశ్రమ నిర్వహకులు పిటి.స్వామి మృతురాలు ఎన్‌రెడ్డి లక్ష్మి మృతదేహం దానం చేశారు. ముందుగా లక్ష్మి పార్థివ దేహానికి ఆశ్రమంలోని వృద్ధులు, నిర్వహకులు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్‌లో గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్‌మెంట అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనకు అప్పగించారు. ఈ సందర్భంగా అనాటమీ విభాగంలో లక్ష్మి పార్థివ దేహానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెఎస్.వాస, పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్, ప్రొఫెసర్లు, మెడికో స్టూడెంట్స్, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేసి నివాళి అర్పించారు. ఇప్పటి వరకు ఐదు పార్థివ దేహాలను అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు సత్తయ్య, సుంక లింగమూర్తి, బట్టల వెంకటయ్య, రామచంద్ర రావు, మాధవ రెడ్డి పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వహకులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి మేరుగు బీష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమిరిశెట్టి విజయ అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం న ర్మాల ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి లతో కలిసి వసతి గృహం లోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నిత్యం భోజన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం వైద్య సదుపాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సృజన. ఆర్ ఐ సత్యనారాయణ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందము కాంగ్రెస్ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,;



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్ డిగ్రీ కాలేజ్ లో శనివారం న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా . పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , ఆర్డిఓ మధుసూదన్ అధికారులు పాల్గొన్నారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలలో నూతనంగా ఆరంభిస్తున్నటువంటి డైట్ మెనూ ఛార్జ్ సంబంధించి కార్యక్రమాన్ని నిర్వహింప చేసుకోవడం నిర్వాహకులు జగిత్యాల అర్ డి ఓ మధుసూదన్ రెసిడెన్షియల్ ఉమెన్ కాలేజ్ ప్రిన్సిపాల్ తాసిల్దార్ టీచింగ్ స్టాఫ్ ముఖ్యంగా స్టూడెంట్స్ విద్యార్థినిలకు అభినందనాలు తెలిపారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలు పిల్లలకు నిరుపేద వర్గాలకు మంచి విద్యాబోధన నేర్పించాలన్న బావనతో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజ్ సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో మన జగిత్యాల జిల్లా కేంద్రంలో రెసిడెన్షియల్ ఉమెన్ కాలేజ్ మంజూరు చేయడం జరిగిందికొంత తాత్కాలిక సమస్యలు ఉన్నాయి వాస్తవమే సమస్యలు పరిష్కరించలంటే పూర్తి స్థాయిలో శాశ్వత భవన నిర్మాణం జరిగినప్పుడే సమస్యలకు పరిష్కారం అవుతుందిరాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలకు కావాల్సిన వసతి సౌకర్యం జాప్యత భవన నిర్మాణం చేపట్టలేక పోవడంతోని అర కొర వసతులతో పిల్లలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారుసమస్యలను దృష్టిలో పెట్టుకుని నూతన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీ సమస్యలను దృష్టిలో పెట్టుకొని డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచారని అన్నారుపిల్లలను విద్య వైద్యం ఆహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారువిద్యార్థినిలు కాలేజీలో భోజనం విద్య బాగుంది వైద్యం కూడా ఉపాధ్యాయులు ఏ సమస్య ఉన్న వెంటనే వైద్యం చేపిస్తారు అని విద్యార్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి తెలిపారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు విద్యార్థులు ఉపాధ్యాయులతో రాష్ట్రంలోనే ఆదర్శ రెసిడెన్షియల్ కాలేజీ గా గుర్తింపు పొందాలని సూచించారుడైట్ మెనూ సరిగా అమలు చేయకపోతే అధికారులకు తెలపాలని విద్యార్థులకు సూచించారు

## ఆలయాల సంరక్షణ మన అందరి బాధ్యత అంటున్న అజయ్..

**రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం5 లక్షల విరాళం**

ప్రభాతవార్త బీర్పూర్



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మంగేళ గ్రామం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చాలా పురాతనమైనది చాలా విశిష్టమైనది. కాకతీయుల కాలంకు చెందినటువంటి దేవాలయం శిథిలావస్థకు చేరి చాలా రోజులుగా నిత్య పూజలకు నోచుకోకుండా మరుగున పడినది. గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా ఆలయ పునరుద్ధరణ కోసం కొన్ని రోజుల క్రితం జిర్నోద్ధారణ నిర్వహించి ఆలయానికి పునర్ వైభవానికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా గ్రామస్తులు అంతా కలిసి తమకు తోచినంత తల ఒక చేయి వేస్తూ చందాలు సేకరించుకొని ఆలయ నిర్మాణానికి ముందుకు రాగా మండలంలో గల సామాజిక సేవకులు శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అజయ్ నీ సంప్రదించగా తను కూడా ఆలయ పునాది నిర్మాణంలో భాగమవుతానని ముందుకొచ్చి శనివారం రోజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో 5 లక్షల రూపాయలను ఆలయ పునర్ నిర్మాణానికి అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ పురాతన ఆలయాల సంరక్షణ మన అందరి బాధ్యత అంటూ , ఆలయాలను సంరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భావితరాలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి మన సంస్క ృతి సంప్రదాయాలు దేవాలయాలె అని దేవాలయల పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావటం పునర్జన్మ సుప్రృతం అని తరతరాలుగా నిలిచి ఉండే దేవాలయాలు భావితరాలకు మనం ఇచ్చే ఆస్తులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మధు కుమారచర్యులు,మంగేళ గ్రామం మాజీ సర్పంచ్ చుంచు నరేందర్, మాజి ఉప సర్పంచ్ దుంపేట వెంకటేష్,మాజీ ఎంపిటిసి బలుమూరి లక్ష్మణరావు, దుంపేట మల్లేష్,గురునాథం రాజన్న,గురునాథం మల్లేష్, గంగి మల్లేష్,నరేష్,నగేష్ మరియు గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.

## భుత్వ జనరల్ హాస్పిటల్‌లో మత ప్రచారం పై ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో గ్రేడ్ 2 సుపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి హేమలత మత ప్రచారం చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని జగిత్యాల విశ్వహిందూ పరిషత్ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల లోని జనరల్ ప్రధాన ఆసుపత్రిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కొంతమంది సిబ్బంది గత నాలుగు రోజుల నుండి పాటలు పెట్టి డాన్సులు చేస్తూ, కోలాటాలు ఆడుతున్నారని అన్నారు. సౌండ్ సిస్టమ్ వల్ల రోగులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. సూపరిండెంట్ గా విధి నిర్వహణలో ఉండి కూడా కీర్తనలు, భజనలు చేయిస్తూ మత ప్రచారం చేస్తూన్నారని, ఆసుపత్రిలో ఉన్న రోగులను యేసును నమ్ముకుంటే మీకు మంచి జరుగుతుందని మతం మారే విధంగా ప్రలోభ పెడుతున్నరని ఆరోపించారు. ఇందులోభాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంబంధిత ఉద్యోగి హేమలతపై కేసు నమోదు చేయాలని పిటిషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.

## కేజీవీల్స్‌తో తారు చెదిరిపోతుంది

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి నుండి గాగిరెడ్డిపల్లి వరకు, నవాబుపేట నుండి ఇందుర్తి వరకు ఇటీవల వేసిన తారు రోడ్డు మీద నుండి ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్ తో దర్జాగా వెళుతున్న దృశ్యం శనివారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఎన్నో ఏళ్ళ నుండి తారు రోడ్డుకు నోచుకోని ఈ ప్రాంతం అనేక ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. మొన్న, మొన్ననే ఇంకా పూర్తిగా కాని తారు రోడ్డు పనులు, అప్పుడే యథేచ్ఛగా కేజీవీల్స్ తో వెళుతూ రోడ్డును పాడు చేస్తున్నారు. పైగా మా రోడ్డు మా ఇష్టం, మేము రైతులము అని అంటున్నారు. తారు రోడ్డుపై కేజీవీల్స్ తో వెళ్ళకుండా కట్టడి చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కుక్కల దాడిలో 22 మేక పిల్లల మృత్యువాత

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో కుక్కల బెడద రోజు రోజుకు ఎక్కువ అవుతుంది. ఫలితంగా మూగ జీవాలు బలి అవుతున్నాయని బాధితులు ఆవేదన చెందుతున్నారు. చిగురుమామిడిలో శనివారం రోజున జరిగిన కుక్కల దాడిలో 16 మేక పిల్లలు, గత రెండు రోజుల కిందట 06 పిల్లలు మృత్యువాత పడినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే గ్రామస్థుడు పోతర్ల రాజయ్యకు చెందిన 16 మేక పిల్లలపై కుక్కల దాడి చేసి కొన్నింటిని చంపి తిన్నాయని, గత రెండు రోజుల కిందట ముదిగిరి కనుకయ్యకు చెందిన 04, వంగ రాజయ్యకు చెందిన 02 మేక పిల్లల్ని కుక్కలు దాడి చేసి కొరికి వేశాయని తెలిపారు. 22 మేక పిల్లలు దాదాపుగా 70వేల రూపాయల వరకు నష్టం జరిగినట్లు సదరు బాధితులు తెలుపుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద తొలగించటానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను వారు కోరుతున్నారు.

## అంబాలలో చైన్ స్నాచింగ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో శుక్రవారం రాత్రి చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. కిరాణా దుకాణంలో మహిళ మెడలోంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన దొంగలు. ఈ చోరీకి సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... అంబాల గ్రామంలో హన్మకొండ కు వెళ్లే ప్రధాన రహదారి లో కేత్తే శ్రీలత, సురేష్ అనే మహిళ తన ఇంట్లో కిరాణా షాప్ నిర్వహిస్తోంది. అయితే శుక్రవారం రాత్రి ఆమె షాప్ లో ఉండగా ఓ వ్యక్తి ఆలుగడ్డలకు అని వచ్చాడు. దానితో ఆమె లేవు అని చెప్పగా, తామ్‌సప్ అయినా ఉందా ఇవ్వమని అడిగాడు, దానితో ఆమె వారి కొడుకుని రిత్విక్ ని తమ్‌సప్ తీసుకురా అని తెలుపగా, అతను తీసుకురావడానికి వెళ్లగా, ఆమె కిరాణం షాపు లోపల నుండి బయటకు వచ్చి ఉన్న ఆమె మెడలో ఉన్న మూడు తులాల చైన్ ను దొంగ లాక్కున్నాడు. దీంతో షాక్ కు గురైన శ్రీలత తేరుకుని అరుస్తుండగా రోడ్డుమీద బైక్ పై ఉన్న మరో వ్యక్తి సహాయంతో చైన్ స్నాచర్ అక్కడి నుండి బైక్ పై పరారయ్యాడు. శ్రీలత, ఆమె కుమారుడు ఇద్దరు కలిసి కొద్ది దూరం అరుస్తూ వెంబడించినప్పటికీ దొంగలు పారిపోయారు. కొంత దూరంలో మరో బైక్ పై కూడా ఇద్దరు గమనిస్తూ ఉండి పారిపోయారు. రెండు బైకులపై మొత్తం నలుగురు దొంగలు కలిసి ఇట్టి చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారని బాధితురాలు శ్రీలత తెలిపింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ హరికృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రధాన రహదారి వెంబడి ఏర్పాటు చేసిన సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని శ్రీలతకు హామీ ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో బంగారు ఆభరణాలు ధరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వారు ప్రజలకు సూచించారు.

## మనోభావాలు దెబ్బతీయడం కాదు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలి

**బీఆర్ఎస్ నేత, అడ్వకేట్ జేడి.సుమన్.**

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9న ఆవిష్కరించిన విగ్రహాన్ని తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత, న్యాయవాది జేడి సుమన్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత చరిత్రను తుడిచేయాలనీ చూసే వారు చరిత్ర హీనులుగా మిగిపోతారని ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా దృష్టి సారించాలని అన్నారు. వట్టికోట ఆళ్వార్‌స్వామి, దాశరథి తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని తమ కవితలు, రచనల్లో తెలిపారని గుర్తుచేశారు. దానికి అనుగుణంగా ఉద్యమనేత కేసీఆర్ అందరి సమన్వయంతో తెలంగాణ తల్లికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ఇపుడు కాంగ్రెస్ గుర్తుతో ప్రభుత్వం రూపొందించిన తల్లి తెలంగాణ ప్రజలకు మింగుడుపడదని అన్నారు. గత విగ్రహం చూస్తే ఆరాధన భావం కలిగి అందరినీ ఆకర్షించే విధంగా ఒక దేవత మాదిరిగా ఉండేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజకీయాల కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చి తెలంగాణ గీతం కూడా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కుంటుపడిపోతుందని ఇప్పటివరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అనవసరమైన పనులు చేస్తున్నాడని ప్రశ్నించారు. ఇప్పటికి ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని బిఆర్ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డు కట్టలు వేసి ప్రశ్నిస్తునే ఉంటుందని హెచ్చరించారు.

## తరుచూ ప్రమాదాల మయం... స్పీడ్ బ్రేకర్‌ను తొలగించండి

### -- కమలాపూర్ స్థానికుల డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోనీ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ తరుచూ ప్రమాదాలకు దారితీస్తుండడంతో ఆందోళన కలిగిస్తోంది. పరకాల నుంచి వచ్చే వాహనాల వేగాన్ని తగ్గించేందుకు, ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు. అయితే స్పీడ్ బ్రేకర్ ప్రమాదకరంగా మారడంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదానికి గురవుతున్నాయి. శనివారం ద్విచక్ర వాహనదారుడు పుట్టా ఓంకార్, అతని భార్య శైలజ స్పీడ్ బ్రేకర్ పై నుండి నడుపుతూ వాహనంపై అదుపు తప్పి గాయపడ్డారు. కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే హాస్టల్‌లో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు దంపతులు వెళ్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. సకాలంలో 108 రాకపోవడంతో ఆటోలో దంపతులను చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇది ఒక్కటేమీ కాదు ఈ ప్రదేశంలో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో డ్రైవర్లకు కనిపించని స్పీడ్ బ్రేకర్ వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్‌ను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహన వినియోగదారులు కోరుతున్నారు.

## విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి కే. భీమేష్ అన్నారు. జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం వారు సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జి లు, కాస్మోటిక్ చార్జీలు పెంచినందున ఆ వివరాలను విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఈ సమాచారం పంచుకోవడం మెనూ చార్ట్ నీ ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో శిక్షణ పొందిన అధ్యాపకులు, విద్యార్థులకు విద్యా బోధన చేస్తారని తెలిపారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి సోషల్ వెల్ఫేర్, బాలికల గురుకుల పాఠశాల, కాలేజ్, గంద్రపల్లి కాలేజి ప్రిన్సిపాల్ ఇందిరా, జమ్మికుంట హాస్టల్ వార్డెన్ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో సంక్షేమ హాస్టళ్ళల్లో

### కామన్ డైట్ మెనూ ప్రారంభం

### -- జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

### -- జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస కుమార్

కమలాపూర్, ప్రభాత వార్త:



విద్యార్థులు ఉన్నత ఆశయాలతో బాగా కష్టపడి చదివి జీవితంలో ఏదో ఒక ఉన్నత హోదాలో స్థిరపడాలని జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస కుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు, కొత్త మెనూ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ లోని మహాత్మా జ్యోతి భాపులే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... మహాత్మా జ్యోతి భాఫులే పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అదృష్టవంతులు అని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని సూచించారు. చెస్ లో ప్రపంచ స్థాయి లో రాణించిన గుకేశ్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని స్ఫూర్తిదాయక సందేశం అందించారు. తర్వాత విద్యార్థులు, తల్లుల తో కలిసి నూతన మెనూ చార్టును ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి డైనింగ్ హాల్ లో సహపంక్తి భోజనం చేశారు. అదే విధంగా మహాత్మా జ్యోతి భాపులె బీసీ సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఎంపీడీవో బాబు, ఎంఈఓ రామ్ కిషన్ రాజు, ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులతో, కలిసి డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలనే ఉద్దేశంతో, డైట్ కాస్మోటిక్ చార్జీలను గత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో తొలిసారి డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 పెంచిందని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలు ఇంటి వద్ద సెల్ ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, పిల్లలు సెల్ ఫోన్లు చూసేటప్పుడు వారిని పరిశీలించాలని, వారి యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గతంలో ఎంపీడీవో బాబు ఇదే పాఠశాలలో చదివానని, ఇక్కడ మళ్ళీ మీ ముందు ఒక మంచి పొజిషన్ లో ఉన్నానని, తన పాఠశాల జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. అదే విధంగా కమలాపూర్ ఎస్సీ బాయ్స్, బిసి బాయ్స్ వసతి గృహాల యందు ఆయా వార్డెన్లు తో కలిసి డైట్, కాస్మోటిక్ మెనూ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐలు సమ్మయ్య, శ్రీనివాస్, ప్రిన్సిపల్ డా. టి. రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మంగ, డిప్యూటీ వార్డెన్ సరిత, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాజన్న, బీసీ హాస్టల్ వార్డెన్ కట్టయ్య, ఆయా పాఠశాలల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుంది

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం స్థానిక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చారిత్రాత్మక ఘట్టమని ఆయన తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం వసతి గృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ బి. ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి హేమలత, ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య, పేరెంట్ కమిటీ సభ్యులు రజినీకర్, లావణ్య, సౌందర్య హాస్టల్ వార్డెన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.